నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
శుక్రవారం, 22 ఆగస్టు 2025
పేజీలు 17




డబ్బులు ఇస్తే అటెండర్ ఉద్యోగం లేకుంటే పీహెచ్ వర్కర్ ఉద్యోగం / కాసులు ఇస్తే నిబంధనలు నిల్.. లేకుంటే ఫుల్




# లక్ష కొట్టు.. అటెండర్ జాబ్ పట్టు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్

తండ్రి ఎన్నో సంవత్సరాలుగా మున్సిపాలిటీలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా చేశాడు. అతడి జీతంతోనే ఆధారపడిన కుటుంబం ఉన్నపాటుగా ఇంటి పెద్దను కోల్పోయింది. దాంతో కుటుంబ పోషణ భారమైంది. అర్హత ఉండటంతో తండ్రి చేసిన ఉద్యోగం కన్నా మంచి ఉద్యోగం ఇస్తామని అధికారులు చెప్పడంతో ఎన్నో కలలు కన్నారు. చివరికి డబ్బులు ఇవ్వకపోవడంతో ఆ పేదింటి కుర్రాడికి మునిసిపల్ అధికారులు పెట్టిన అష్ట కష్టాలు ఎన్నో చూద్దాం.

- జాబ్ ఇస్తామని ఎన్నో ఆశలు పెట్టారు.. పైసలు ఇవ్వలేదని ఫైల్ పక్కన పెట్టారు
- తండ్రి ఉద్యోగం కుమారుడికి ఇవ్వడానికి మున్సిపల్ అధికారులు పెడుతున్న అష్ట కష్టాలు ఎన్నో
- నేను పేదవాణ్ని నా దగ్గర డబ్బులు లేవు అనడంతో పిహెచ్ వర్కర్ గా చేరాలని ఆదేశాలు

కార్యాలయం చుట్టూ కొన్నేళ్లుగా కాళ్లు అరిగేలా తిరిగిన కనికరించడం లేదు

## వివరాల్లోకి వెళ్తే...

### పైసలిస్తే పరమాన్నం.. లేకుంటే ఉత్త అన్నం :

గుంతకల్లు పట్టణంలోనే అంబేద్కర్ నగర్ కు చెందిన జైపాల్ అనే వ్యక్తి మున్సిపాలిటీ పిహెచ్ వర్కర్ గా పనిచేసేవాడు. ఐదు సంవత్సరాల కిందట అతడు చనిపోయాడు. అయితే జైపాల్ కుమారుడు ఓబులేసుకు అన్ని అర్హతలు ఉండటంతో మున్సిపల్ కమిషనర్, కార్యాలయంలో ఉండే మేనేజర్ రాధా అనే అధికారులు అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తామని అప్పట్లో బాధిత వ్యక్తికి ఎంతో ఆశపెట్టారు. దాంతో ఆ వ్యక్తి కుటుంబంలో కొన్ని సమస్యలు ఉన్నా ఎన్నో కష్టాలు పడి నో అబ్జెక్షన్ లెటర్ తెచ్చుకొని అధికారులకు అందజేశాడు.

మిగతా 2లో




జీతం రాక.. భిక్షాటన చేస్తున్న ప్రభుత్వ టీచర్

04

## బాలామృతం లెక్కలు సరిచేయడానికి
# ఐసిడిఎస్ సిబ్బంది కుస్తీ...!

ఐసీడీయస్ జిల్లా అధికారులు వచ్చి అంతా సరి చేశారా..?
పేపర్ లెక్కలు సరిపోయినా...కంప్యూటర్ లెక్క సరిపోవడం లేదా...!

**శింగనమల ఐసీడీఎస్ కార్యాలయం పరిధిలో బాలామృతం ప్యాకెట్స్ పిల్లలకు పంపిణీ చేసే పౌష్టికాహారంలో ఐసీడీఎస్ అధికారులు,ఏజెన్సీ నిర్వాహకులు గోల్ మాల్ చేస్తున్నారనే ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. శింగనమల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో చిన్నారులకు పంపిణీ చేసే బాలామృతం బ్యాగులు 484 మాయమయ్యాయి. ప్రాజెక్ట్ కు బ్యాగులు వచ్చినా వాటిని చిన్నారులకు పంపిణీ చేయకుండా స్వాహా చేశారనే ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి.**




శింగనమల, మేజర్ న్యూస్ :

గతంలో ఈ వివరాల కోసం నేటి దిన పత్రిక సూర్య ఏన్ని సార్లు అడిగినా అప్పటి సీడీపీఓ ఉమాశం కరమ్మ తాను వివరాలు ఇవ్వలేనని పీడీతో మీరు తీసుకోగలరని నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో పాటు 10 రోజులు ఐసిడియస్ కార్యాలయం వైపు కూడా రాకుండా ఏదోక సమయంలో చుట్టపు చూపు వలె వచ్చి పోయారనే ఆరోపణలు విన్పించాయి. ఇదే విషయాన్ని పీడీ నాగమణి ఏదుట ప్రశ్నిస్తే సూర్య రిపోర్టర్ అడిగింది నిజమేనని తాను వివరాలు అందివ్వలేదని తెలిపారు.

మిగతా 4లో









## "మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాన్ని" పైలట్ ప్రాజెక్టు క్రింద చేపట్టుటకు రోడ్లను పరిశీలించిన డ్వామా పిడి సలీమ్‌బాష



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలోని అరవకూరు, ముద్దులా పురం గ్రామపంచాయతీలలో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణమును పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టుటకు రోడ్లను పరిశీలించిన ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ సలీం భాష, అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి. ఈ సందర్భం గా పిడి సలీం భాషా మాట్లాడుతూ... మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం వలన కాలువలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఇంకిపోవును, మురికి నీటి సమస్యను తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవడమే కాకుండా క్రిమి కీటకాలు మరియు దోమల సమస్య ఉండదని అదేవిధంగా ఎటువంటి దుర్వాసన మరియు వ్యాధుల సమస్య ఉండదని ఈ డ్రైన్ లలో నీరు ఇంకిపోవడం వలన భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య. ఈసీ రాజేష్. టిఏలు కోమల, మంజునాథ్, సంబంధిత గ్రామపంచాయతీల క్షేత్ర సహాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రసాయనాలు లేని పంట ఉత్పత్తులకు ప్రాధాన్యత

### సమీకృత ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెట్టుబడి లేని, రసాయన రహిత పంట ఉత్పత్తుల వైపు రైతుల్లో అవగాహన పెంచాలని ఉరవకొండ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు సత్యనారాయణ తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు డివిజన్ స్థాయి వ్యవసాయ సిబ్బందికి గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో రైతు సాధికారిక సంస్థ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఏడిఏ సత్యనారాయణ అధ్యక్షత వహించగా వ్యవసాయ అధికారులు రామకృష్ణుడు, హెచ్. పెన్నయ్య, లీలా వసుంధర, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో స్థిరమైన, రసాయన రహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలన్నదే రైతు సాధికారక సమస్త ఉద్దేశమని గుర్తు చేశారు. రైతుల జీవనోపాధిని మెరుగుపరచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం ఎంతగానో ఊతమిస్తుందని తెలిపారు. అందుబాటులో ఉన్న వనరులు సమన్వయం చేసుకొని, సాంప్రదాయ పద్ధతులను అనుసరిస్తే ప్రకృతి వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని చెప్పారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం వైపు రైతు దృష్టిని మరల్చే బాధ్యత తమదేనన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జీవామృతం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీ మాస్త్రము వంటి పదార్థాల తయారీ విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ ఎం ధనుంజయ, టి వో టి నాగరాజు, డివిజన్ ఏఈవోలు భరత్, వెంకటనారాయణ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కమనీయం రంగనాధుని కళ్యాణం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తోండపాడు గ్రామంలో గురువారం శ్రీదేవి భూదేవి సమేత రంగనాధ స్వామి కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. శ్రావణమాసం పర్వదినం పురస్కరించుకోని, మాణిక్య రంగనాధ స్వామి అభివృద్ధి కమిటీ అద్వర్యంలో ఆర్యవైశ్య సభ్యులచే వేద పండితులు వేదమంత్రాలతో రంగనాధ స్వామికి అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బెంగుళూరు నుంచి తీసుకొచ్చిన పూలతో ప్రత్యేకంగా అలంకరించిన మంటపంలో స్వామి వారి ఉత్సవ విగ్రాహలను ద్వజించి స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగాయి. ఈ కళ్యాణ వేడుకలు చూసేందుకు స్తానిక ప్రజలతో పాటు తాడిపత్రి, అనంతపురం, గుంతకల్లు, కర్నూలు జిల్లా నుండి ఆర్యవైశ్యలతో పాటు భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించి స్వామి కృప పోందారు. విచ్చేసిన భక్తులకు కమిటీ వారు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో దర్మకర్త మాకం శ్రీకాంత్, అద్యుక్షులు జివి రామన్, సెక్రటరీ అశ్వర్థ రంగయ్య, రామరంగయ్య కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## లక్ష కొట్టు... అటెండర్ జాబ్ పట్టు

▸▸ మొదటి పేజీ తరువాయి

అయినా ఆ అధికారులు ఉద్యోగం ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ కొన్ని సంవత్సరాలు తిప్పుకున్నారు. బాధిత వ్యక్తి ఇదేమిటని గట్టిగా అడగడంతో అటెండర్ ఉద్యోగం కావాలంటే రూ.30 వేలు ఇవ్వాలని మొదట అడిగారు. కొన్ని రోజుల తర్వాత రూ.50 వేలు, మరికొన్ని రోజుల తర్వాత రూ. 70 వేలు అడుగుతూ వచ్చారు. చివరకు రూ.లక్ష ఖర్చవుతుందని అధికారులు తేల్చి చెప్పారు. నేను పేదవాన్ని తల్లిదండ్రులు లేరు ఉన్న ఒక చెల్లికి ఆరోగ్యం సరిగ్గా లేకుంటే వైద్యం చేయిస్తున్నానని నాకు ఎవరు దిక్కులేరని నేను డబ్బులు ఇవ్వలేనని చెప్పాడు. దాంతో మున్సిపల్ అధికారులు ఆ వ్యక్తికి పిహెచ్ వర్కర్ గా జాయిన్ కావాలని ఆర్డర్ కాపీ పంపించారు. ఆ వ్యక్తి నాకు అటెండర్ ఉద్యోగం ఇస్తానని ఎన్నో ఆశలు పెట్టారని అందుకే కొన్ని సంవత్సరాలు కార్యాలయం చుట్టూ తిరిగానని డబ్బులు ఇస్తే ఒకటి ఇవ్వకుంటే మరొకటా అని నాకు పీహెచ్ వర్కర్ వద్దని లెటర్ తీసుకోలేదు. నాకు అన్ని విధాలుగా అర్హత ఉందని అటెండర్ ఉద్యోగం ఇప్పించి నా కుటుంబాన్ని ఆదుకోవాలని




అబ్బాయి వేడుకుంటున్న అధికారులు వినడం లేదు.

### డబ్బులు అడిగినట్లు చెప్పడం అవాస్తవం - రాధా, మున్సిపల్ మేనేజర్ :

ఓబులేసుకు అర్హత ఉండటం వలన పీహెచ్ వర్కర్ గా ఇస్తామని చెప్పాము. అటెండర్ పోస్టులు ఈ మున్సిపాలిటీలో కేవలం రెండు మాత్రమే ఉన్నాయి. అటెండర్ ఉద్యోగం కోసం డబ్బులు అడిగినట్లు చెప్పడం ఆవాస్తవం. మేము ఎవరిని డబ్బులు అడగలేదు.

### మున్సిపల్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా కనికరం లేదా - ఓబులేసు, బాధిత వ్యక్తి

గత నాలుగు సంవత్సరాల కిందట అటెండర్ ఉద్యోగం ఇస్తానని చెప్పడంతో ఎన్నో ఆశలు పెట్టుకొని నిత్యం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు కనికరించడం లేదు. వారు అడిగిన లక్ష రూపాయలు ఇవ్వడానికి నా దగ్గర డబ్బులు లేవు. చెల్లెలకు ఆరోగ్యం సరిగా లేక ఎన్నో అప్పులు చేసి వైద్యం చేయిస్తున్నాను. దయచేసి అధికారులు కనికరించండి.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి : ఎస్ఐ నాగమధు



కనేకల్, మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సామరస్యంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నాగమధు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ మధు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కనేకల్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలోను వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు నిర్ణయించిన షరతుల మేరకు అనుమతులు తీసుకొని సామరస్య పూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రాంతాల్లో మండపాలు నిర్మించకూడదని, ఫైర్, విద్యుత్, పోలీసుల అనుమతులు ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాలలో ప్రజలకు ఇబ్బంది కలిగించే డీజేలు అనుమతించబడవని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వినాయక మండపాల కమిటీ వారే బాధ్యత వహించాలన్నారు. చట్టాన్ని ధిక్కరించి ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ లకు వినతిపత్రం ఇచ్చేటప్పుడు గానీ ఎలాంటి రుసుములో చెల్లించాల్సిన అవసరం లేదు ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని ఎస్ఐ నాగమధు తెలిపారు.




## ఉత్తమ అవార్డు గ్రహీత పి.రాధికకు సత్కారం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్ద ముష్టూర్ రైతు సేవా కేంద్రంలో రైతులకు అందించిన విశిష్ట సేవలను గుర్తించి, 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యవసాయ శాఖ గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి రాధికకు ఉత్తమ అవార్డు అందించడం అభినందనీయమని ఏడిఏ సత్యనారాయణ అన్నారు. గురువారం ప్రకృతి వ్యవసాయం శిక్షణలో భాగంగా అవార్డు గ్రహీత పి రాధికను ఏడిఏ సత్యనారాయణ వ్యవసాయ అధికారులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పి రాధికను వ్యవసాయ అధికారులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గ్రామ రైతులు ఖరీఫ్ లో భాగంగా వెయ్యి ఎకరాల్లో సాగు చేసిన పంటల వివరాలను ఇప్పటికే ఈ పంటలో నమోదు చేయడం ఆమెకు విధుల పట్ల ఉన్న బాధ్యతను గుర్తు చేస్తుందని కొనియాడారు. రాధిక అందించిన ఉత్తమ వ్యవసాయ సేవలను గుర్తించి జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ ఆమెను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయడం ఉరవకొండ డివిజన్ కు దక్కిన గొప్ప గౌరవంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా రాధిక అవార్డు అందుకోవడం ప్రశంసనీయమని, మిగతా వ్యవసాయ సిబ్బంది భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు సాధించేలా తమ వంతు కృషి చేయాలని వ్యవసాయ అధికారులు ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత రాధిక మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు, సిబ్బంది, గ్రామ రైతుల ప్రోత్సాహంతో అవార్డు దక్కిందని, గ్రామంలో మరింత వ్యవసాయ సేవలు విస్తృతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మండల వ్యవసాయ అధికారులు రామకృష్ణుడు, హెచ్. పెన్నయ్య, లీలా వసుంధర, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటనారాయణ, భరత్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో అసోసియేషన్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు

### భవన నిర్మాణానికి రూ.4లక్షలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గత ప్రభుత్వంలో ఉద్యోగులకు సరైన సమయానికి వేతనాలు ఇవ్వలేకపోయారు. ఉద్యోగులకు అందాల్సిన ఏ ఒక్కటి కూడా ఆరోజుల్లో ఇవ్వకుండా అడిగిన వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. వాటన్నింటిని చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి ఉద్యోగులకు అండగా ఉంటారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆంధ్రప్రదేశ్ నాన్ గేజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ భవనాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన బకాయిలు, ఇతర గ్రాట్యూటీలు తప్పకుండా కూటమి ప్రభుత్వం నుంచి తప్పకుండా అందుతాయని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం గెలుపుకు ఇక్కడ కూడా నా గెలుపు కోసం అహర్నిశలు పనిచేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక ఏడాడో రెండేళ్లలో పూర్తవవు కాబట్టి కాస్త సమయం పడుతుంది. అందరి సహాకారంతో తప్పకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం ఎన్జీవో సంఘం నాయకులు ఎమ్మెల్యే కి మూమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, కార్యదర్శి రమణ, స్థానిక నాయకులు మాధవ్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## వైభవంగా ఉట్ల పరుష మహోత్సవం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఉట్ల పరుష మహోత్సవం వేడుకగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసం చివర్లో ఉట్ల పరుష వేడుకలు జరుపుకోవడం ఇక్కడి ఆనవాయితీ. గురువారం నిర్వహించిన ఉట్ల పరుష మహోత్సవానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉట్లమాను ఎక్కేందుకు యువకులు ఒకరినొకరు పోటీపడ్డారు. ఉట్లమాను ప్రదర్శనలో పాల్గొనే యువత తొలుత గ్రామంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను దర్శించుకుని అనంతరం గ్రామ పురవీధుల వెంబడి ప్రదర్శనగా ఉట్లమాను వద్దకు చేరుకుంటారు. ఉట్ల పరుష మహోత్సవాన్ని పురస్కరించుకొని అర్చకులు గుండురావు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. తదుపరి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చి, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారిని గ్రామ పురవీధుల వెంబడి ఊరేగింపుగా ఉట్లమాను వద్దకు చేర్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, రాఘవేంద్ర, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ అందరి బాధ్యత

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి, మేజర్ న్యూస్:** ధర్మో రక్షితి రక్షితఃను అనుసరించి ధర్మ రక్షణ అందరి బాధ్యతగా భావించాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని భోగేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాల ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం గురువారం శాస్త్రోక్తంగా ఘనంగా జరిగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి ఆలయం వరకూ ర్యాలీగా వచ్చారు. మెయిన్ బజార్లో పలు వ్యాపార దుకాణాదారులు శాలువాలు కప్పి, పూలహారాలు వేసి అతిథులను సత్కరించారు. ఆలయం వద్ద అర్చకులు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజగో పురం పునః నిర్మాణం కోసం భూమిపూజ చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గా పోలేపల్లి భారతి, సభ్యులుగా గోరంట్ల జయప్రధ, పసువుల రామలక్ష్మి, నల్లబోతుల లత, పసుపులేటి సురేష్, పెమ్మక స్వామినాథరెడ్డి, వడుగూరు వెంకట రమణ, వడ్డే రామాంజనేయులు, దుస్తఖర్ పవన్ కుమార్ తో ఆలయ ఇన్స్పెక్టర్ రాణి, ఈఓ క్రిష్ణయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధికి అన్ని కులాలను కలగలుపు కొని కమిటీని వేశామన్నారు. ఆలయాల అభివృద్ధిలో, నిర్మాణంలో భాగస్వాములవడం అదృష్టమన్నారు.

**ఆలయ నిర్మాణంకు విరాళాల వెల్లువ :**

భోగేశ్వరస్వామి ఆలయంలో రాజగోపురం, ఆలయ పునః నిర్మాణంకు విరాళాలు వెల్లి విరిసాయి. టీడీపీ నాయకులు పీఆర్కే బాబు, ఈజర్ల బద్రీనాథ్, నీ రవిప్రసాద్, ఎం. నాగార్జున, కే.నాగరాజు, టీసీ చంద్రశేఖర్, ఏ రామాంజనేయులు మిత్ర బృందం రూ. 6006600 (ఆరు లక్షల ఆరువేల ఆరు వందలు) లు నగదును ఈఓ క్రిష్ణ య్యకు అందజేశారు. అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రూ.లక్ష ఇస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పత్తి హిమబిందు రూ.10వేలు అందజేస్తామన్నారు. ధర్మకర్త మండలి సభ్యులు ఒక్కొక్కరు రూ.పదివేలు అందజేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజేష్, టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, బీజేపీ రాష్ట్ర నాయకులు అంకాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, సింగిల్ విండో ప్రెసిడెంట్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభా కర్ చౌదరి, వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ బాషా, వైస్ ఎంపీపీ కాయల మహేష్, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, టీడీపీ మం డల కన్వీనర్, ప్రధాన కార్యదర్శులు సురేష్ రెడ్డి, రామాంజనేయులు నాయక్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మా మోహన్ కృష్ణ, చీమల రాము, ఎన్డీయే కూటమి నాయకులు కుమార్, శ్రీరాములు, సుంకప్ప, శ్రీనివాసులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కొరత

**మా పనులు ఎలా జరుగుతాయి - మండల ప్రజలు**

**పై అధికారులు స్పందించి సిబ్బంది నియమించాలని మండల ప్రజల విజ్ఞప్తి**

**కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనం**

**కార్యాలయంలో ఒకరు ఇన్చార్జ్, ఇద్దరు అధికారులతో సాగుతున్న మండల పరిపాలన**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో, టైపిస్ట్, ఇంచార్జ్ ఈఓఆర్డి ముగ్గురుతోనే మండల ప్రజా పరిషత్ పరిపాలన సాగుతుంది. మిగిలిన అధికారులు లేక పనులు జరగటం లేదని మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టైపిస్టు మురళి కృష్ణ ఇంచార్జ్ ఈఓఆర్డి బెలుగుప్ప పంచాయితీ కార్యదర్శి శివరంజనికి అప్పగించడం జరిగింది. ఈ ముగ్గురుతోనే పరిపాలన సాగిస్తున్నారు. ఇక్కడ ఈవో ఆర్డీగా పనిచేస్తున్న నాగేశ్వర్ శాస్త్రి డిప్యూటీ ఎంపీడీవోగా ఆగలి మండలానికి బదిలీపై వెళ్లడం జరిగిందని, అప్పటి నుండి నియమించలేదు. ఈఓఆర్డి గా ఇన్చార్జి విధులు నిర్వహిస్తున్నారు. అలాగే అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ దామోదర్ ఇటీవల పదవీ విరమణ చేయడం జరిగింది. అప్పటినుంచి ఏవో అధికారి కూడా నియమించలేదని, అలాగే సీనియర్ అసిస్టెంట్ మూడు నెలలుగా లీవ్ లో ఉన్నాడని, జూనియర్ అసిస్టెంట్ ఇక్కడ పనిచేస్తున్న రమణమూర్తిని డిప్యూటేషన్ మీద బుక్కరాయ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పోవడం జరిగిందని, ఇక్కడ ముగ్గురు అధికారులు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారని మా పనులు ఎవరు చేస్తారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్త పరిచారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళీ కుర్చీలు పనులు నిమిత్తం వచ్చిన ప్రజలకు దర్శనమిస్తున్నాయి. మేము ఎవరికీ చెప్పి పనులు చేయించుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న అధికారులను నియమించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ వివరణ అడగగా పై అధికారులకు సిబ్బంది లేరని తెలపడం జరిగిందని తెలిపారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నాగశివ లీల



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం లోని సచివాలయం 1,2 లను డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నాగ శివ లీల గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వేలన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేయవలసినదిగా సచివాలయ సిబ్బందిని ఆదేశించినారు అదేవిధంగా సిబ్బంది వారిగా వారు చేయుచున్న విధులను సమీక్షించించారు. మండల కేంద్రంలో గల మీ సేవ సెంటర్ ను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో కోడేరు సర్పంచ్ మేనుగ లలితమ్మ,ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీఓ పోలేరయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మంజునాథ దేవాలయంలో మాస శివరాత్రి పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా గురువారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి విశిష్ట పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కు విశిష్ట పూజా కార్యక్రమాలలో భాగంగా అభిషేకలు, కలశ పూజ, రుద్రాభిషేకం, పూజల అనంతరం మంగళహారతి, తీర్థప్రసాదాలు అందించారు. భక్తులకుకమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భక్త భజన మండలి వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు.

# తెదేపా నాయకులకు ఘన సన్మానం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని హెుస గుడ్డం గ్రామంలో డీలర్ బసవ గృహప్రవేశానికి గురువారం రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు తెదేపా యువ నాయకుడు కాలవ భరత్, పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, హాజరయ్యారు.. ఈ సందర్భంగా నాయకులకు పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు.. కార్యక్రమంలో వన్నూరు స్వామి, చంద్ర, చిక్కన్నయ్య , ఆంజనేయులు, గులెప్ప తదితరులు పాల్గొన్నారు.

# బార్ లైసెన్సులకు దరఖాస్తు చేయండి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ అఫ్ ప్రొబ్యూషన్, ఎక్స్ఛేంజ్ అనంతపురం అధికారుల ఆదేశాల మేరకు బార్ లైసెన్సులు కోసం దరఖాస్తు కోరుతున్నట్లు తాడిపత్రి ఎక్స్ఛేంజ్ సీఐ జి నాయుడు తెలిపారు.పట్టణంలోని నాలుగు బార్లకు అనుమతి కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు నాన్ రిఫాండబుల్ అప్లికేటింగ్ ఫీ రూ. 5 లక్షలు, ప్రాక్సింగ్ ఫీజు 10 వేలు చెల్లించాలని కోరారు. దరఖాస్తు సమర్పించుటకు చివరి తేదీ ఈనెల 26 సాయంత్రం 5గం,లకు ముగుస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు తాడిపత్రి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని తెలిపారు. ఈనెల 28 తేదీ ఉదయం 8గం, లకు అనంతపురం జిల్లాలోని జెడ్పి మీటింగ్ హాల్ నందు కలెక్టర్ చేతుల మీదుగా లాటరీ ద్వారా ఎంపిక జరుగుతుందని ఎక్స్ఛేంజ్ సిఐ జి. నాయుడు తెలిపారు

# కె ఎస్ ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. కావునా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.సి.సత్య లత తెలిపారు. ఈ కళాశాలలో బిఏ, బిఎస్సి, బీకాం కోర్సులు ఉన్నవి విద్యార్థినిలు ఈ విషయాన్ని గమనించి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ ఈనెల 26వ తేదీ వరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.

# వినాయక చవితి మండపాల ఏర్పాటుకు సింగల్ విండో క్లియరెన్స్ విధానం

## ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ వినాయక చవితి మండపాల ఏర్పాటుకు కూటమి సర్కారు, పోలీస్ శాఖ సరికొత్త నూతన పద్ధతిని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో వినాయక చవితి మండపాల ఏర్పాటుకు కొరకు నిర్వాహకులు అంతర్జాలంలో అప్లై చేసుకునే నిరభ్యంతర పత్రం పొందాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మండపాల నిర్వాహకులకు సూచించారు.. వినాయక చవితి ఉత్సవాల అనుమతులు కోసం అంతర్జాలంలో పోలీస్ శాఖ ganeshutsav. Net అనే వెబ్సైట్ను ప్రారంభించింది.. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న నిర్వాహకులకు సంబంధిత పోలీసు అధికారి మండపం తనిఖీ చేసి క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారు.. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశా ల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మాత్రమే ఈ అనుమతి తప్పనిసరి అనీ అంతర్జాలంలో సురక్షితంగా పారదర్శకంగా నిర్వహిం చడానికి ఉపయోగపడతాయని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మండపాల ఏర్పాటు నిర్వాహకులకు ఆయన విజ్ఞప్తి చేశారు... అంతర్జాలంలో అప్లై చేసుకోవడానికి ఎలాంటి అపరాధ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

# ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్కు ఘనంగా సత్కారం

**మాల మహానాడు ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత రజాక్కు సన్మానం**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పిసి ప్యాపిలి ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దూదేకుల రజాక్ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అవార్డు అందుకోవడం హర్షనీయమని ఇన్చార్జ్ ఎంపీడీవో దామోదర్ రెడ్డి, ఉపాధి ఏపీవో విమల అన్నారు. గురువారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు అవార్డు గ్రహీత దూదేకుల రజాక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ఎంపీడీవో దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్ రజాక్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం ప్రశంసనీయమన్నారు. జిల్లాలో వజ్రకరూరు మండలానికి ఉపాధి హామీ కింద అవార్డు దక్కడం గొప్ప విషయమని కొనియాడారు. మిగతా ఉపాధి ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించి, మండలానికి గొప్ప గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ దూదేకుల రజాక్ ను మొలక బాల రామాంజనేయులు ప్రోత్సహించి, మరిన్ని ఉత్తమ అవార్డులు సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఓ ఆంజనేయులు, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర్ , విశ్వేశ్వర ఆచారి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉస్మాన్, సురేష్, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్ట అయ్యప్ప సేవా సమాజం కార్యవర్గ రాజీనామా ఆమోదం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం చెరువు కట్టపై వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయం పాలకవర్గం అయినా శ్రీ సాయి అయ్యప్ప సేవా సమాజం కమిటీకి వివిధ కారణాల మధ్య కమిటీ సభ్యులు కల్లూరు రాము, శ్రీనివాసులు, కోశాధికారి సిరిగుప్ప నాగానందం రాజీనామా చేసిన విషయం విధితమే. వారి రాజీనామాను కమిటీ ఉపాధ్యక్షులు గజేంద్రమోహన్ అధ్యక్షతన ఏర్పాటైన కార్యవర్గ సమావేశంలో ఆమోదించారు. వారి సేవలకు కార్యవర్గ సభ్యులతో పాటు ప్రధాన కార్యదర్శి నాగలింగారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ జాయింట్ సెక్రెటరీ కేశవ, రాము రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# అవినీతిని కాపాడుకోండి!

- ఉన్నతాధికారుల అండదండతో లైన్మెన్ ఆగడాలు
- వేళకానీ వేళలో విధులపై చూసి చూడనట్లుగా పై అధికారులు
- ఆరా తీస్తే వారంతా ప్రభుత్వ దొంగలే ..!!




అనంతపురం, మేజర్ న్యూస్ : వేళ కాని వేళలో పవర్ కార్యాలయంలో ఇవేవీ విధులు అంటూ నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ ప్రముఖంగా పక్క ఆధారాలు చిత్రాలతో ఆగస్టు 18న అనంతపురం జిల్లా ఎడిషన్ లో ఓ కథనాన్ని ప్రచురించింది. కార్యాలయం కి ఓ లైన్మెన్ విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఆయన పేరు సంపత్ కుమార్ అని తెలిసింది. ఈయన ఏకంగా సెలవు దినాల్లో కార్యాలయానికి వస్తూ అక్కడ కొన్ని చేయకూడని పనులు చేయడమే కాకుండా తిరకాసు ఫైళ్లను తేగా తిరిగేస్తూ ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు కూడబెడుతున్నారని తెలిసింది. ఇతను ఎంత చేసినా ఏమి చేసినా కార్యాలయంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏంటని ఆరా తీయగా ఈ అవినీతిపరున్ని అదే శాఖలోని ఉన్నతాధికారులైన అసిస్టెంట్ ఇంజనీర్ సోమశేఖర్, డిఈ జే బి రమేష్, ఎస్ ఈ శేషాద్రి శేఖర్ లు కంటికి రెప్పలా కాపాడుతున్నారని తెలిసింది. ఈ లైన్మెన్ ద్వారానే వారంతా కూడా భారీగా అక్రమ సొమ్ము ఆర్థిస్తున్నారని తెలిసింది. ఈ లైన్మెన్తో ఏఈకి మంచి సంబంధాలు ఉన్నాయి , లైన్మెన్ ద్వారా అసిస్టెంట్ ఇంజనీర్ కి, అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా డిప్యూటీ ఇంజనీరు ఆపైన సూపరింటెండెంట్ ఇంజనీర్ కు పెద్ద మొత్తంలో తాయిలాలు అందుతున్నాయని సమాచారం. మరి అదే శాఖలోని విజిలెన్స్ విభాగం ఏం చేస్తుందో తెలియదు కానీ, ఇప్పటికైనా ఈ అవినీతిపరుని ఆటకట్టించి ఇతనికి సహకరించే ఉన్నతాధికారులపై కూడా ఆరా తీసి తప్పు చేసి ఉంటే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని అదే శాఖలోని పలువురు నిజాయితీ ఉద్యోగులు కోరుతున్నారు.




# వేతన వెతలు...

**జీతం రాక.. జీవనం గడిపేందుకు భిక్షాటన చేస్తున్న ప్రభుత్వ టీచర్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆయనో గౌరవప్రదమైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే ఈయనకు వాస్తవానికి ప్రతినెల వేలాది రూపాయల వేతనం రావాలి. అయితే.. ఆయన మాత్రం బిక్షాటన చేస్తున్నారు. గురువారం ఆయన అనంతపురం హౌసింగ్ బోర్డ్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బిక్షాటన చేస్తూ కనిపించారు. అసలు ఏంటి ఈ పరిస్థితి అని ఆరా తీయగా... పామిడి టి సి జి హెచ్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శేఖర్ బాబు కు ఇరవై ఒక్క సంవత్సరాలుగా జీతం అందట్లేదని వాపోయాడు. కోర్టులు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదని, తన కుటుంబాన్ని పోషించుకునేందుకు పాఠశాల విరామ సమయంలో ఇలా బిక్షాటన చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా తనకు వేతనం అందే విధంగా అధికారులు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశాడు.




# పవన్ శాఖలో పారదర్శకత ఎక్కడ..?

**డిప్యూటేషన్ల పేరిట దశాబ్దానికి పైబడి తిష్ట...**

**ఒకే చోట విధులు నిర్వర్తిస్తుండడంతో పెట్రేగుతున్న అవినీతి...**

**జీతాల బిల్లులు మంజూరు చేసేందుకు కూడా**

**చేతులు తడపాల్సిందే..!**

**ఇది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత శాఖ అయిన ఉపాధి హామీ తీరు..**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

> గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు.. ఆకలి కేకలు వినిపించకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ పథకం పేదలకు అందిస్తున్న సేవల కంటే ఈ శాఖ లోని కొందరి ఉద్యోగులకు మాత్రం కాసులు కురిపిస్తోం దనడంలో సందేహమే లేదు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అజమాయిషి లో ఉన్న ఈ శాఖలో పారదర్శకత ఎక్కడ..? అన్న ప్రశ్నకు సమాధానమే కరవవుతోంది.

**అసలు విషయానికొస్తే..**

డ్వామా కార్యాలయంలో కొంద రు ఉద్యోగులు చెప్పిందే వేదం గా నడుస్తోంది. వివిధ మండ లాల్లో విధులు నిర్వహించాల్సిన కొందరు ఉద్యోగులు డ్వామా జిల్లా కార్యాలయంలోనే పాతుకు పోయారు. దాదాపు దశాబ్దానికి పైగా మరికొం దరైతే పుష్కర కాలానికి మించి ఈ కార్యాల యంలోనే వివిధ విభాగాలు మారుతూ విధులు నిర్వహిస్తు న్నారు. ప్రభుత్వ ఉద్యోగి అంటే బదిలీ తప్పనిసరి. ఐదేళ్లకు మించి ఏ ఉద్యోగి కూడా ఒకే చోట పనిచేయకూడదు అన్నది ప్రభుత్వ నిబంధన. ఒక ఉద్యోగి దీర్ఘకాలం పాటు అదే ప్రాంతంలో పనిచేస్తే అవినీతి చేసేందుకు ఆస్కారం ఉంటుందన్న ఉద్దేశంతోనే ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి అన్నది జగమెరిగిన సత్యం. అయితే అనంతపురం డ్వామా శాఖలోని దాదాపు 15 మంది ఉద్యోగులకు ఈ నిబంధన వర్తించడం లేదు. దీర్ఘకాలం పాటు వారు ఇక్కడే డిప్యూటేషన్ పై పని చేస్తుండడంతో అవినీతి పేట్రేగిపోతుందన్న ఆరోపణలకు అవధులు లేవు. డిప్యూటేషన్ లపై ఇక్కడ పాగా వేసిన కొందరు ఉద్యోగులు సిండికేట్ గా మారి అవినీతిని సెంట్రలైజేషన్ చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవం గా రాజకీయ జోక్యం అధికంగా ఉన్న శాఖలలో ఉపాధి హామీ ప్రథమ వరసలో నిలుస్తుంది. అలాంటి శాఖలో ఎప్పటికప్పుడు ఉద్యోగులకు బాధ్యతలు బదలాయిం పు చేయడం ద్వారా కొంతమేర ఉపయోగం ఉంటుంది. అలాకా కుండా ఒకే చోటే వారిని ఉంచడం వల్ల ఏం జరుగుతుందో.. జరుగుతోందో.. వివిధ మండలాల్లో పనిచేస్తున్న సొంత శాఖలోని ఉద్యోగుల ని అడిగితే చాలు వారే అసలు విషయా న్ని చెప్పేస్తారు. చివరికి జీతాల బిల్లులు మంజూరు చేయాలన్న కూడా చేతులు తడపాల్సిందే అని కొందరు వాపోవడం గ్రహనీయం. మరి అవినీతికి ఆస్కారమే ఉండకూడదని పదేపదే చెప్పే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత శాఖలో ఇకపైనైనా పారదర్శకత కనిపిస్తుందా..?

> **డ్వామా కార్యాలయంలో డిప్యూటేషన్లపై ఉంటూ శాసిస్తున్న వారెవ్వరు..? అసలు వారి పేరు ఏ మండలంలో ఉంది. జిల్లా కార్యాలయంలో వారు నిర్వహిస్తున్న విధులు ఏమిటి.. అన్ని ఆధారపూరిత వివరాలను పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

**జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం.. డ్వామా పిడి సలీంబాష..**

డిప్యూటేషన్‌లపై అనంతపురం డ్వామా కార్యాలయం లో చాలా సంవత్సరాలుగా కొంతమంది పనిచేస్తున్న మాట వాస్తవమే. అయితే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే దీర్ఘకాలంగా ఇక్కడ డిప్యూటేషన్ లపై పనిచేస్తున్న వారిని ఇతర మండలాలకు పంపేందుకు కృషి చేస్తాం.





## బాలామృతం లెక్కలు సరిచేయడానికి ఐసిడిఎస్ సిబ్బంది కుస్తీ...!

▸▸ మొదటి పేజీ తరువాయి

దీంతో ఐసిడియస్ పీడీ ఆ అధికారిణి పై మండిపడ్డారు. మనమందరం ప్రభుత్వ ఈద్యోగులమని మనం విలేకరులకు అడిగిన సమాచారం ఇచ్చే బాధ్యత మనపై వుందని ఇక మీదట ఐసీడీఎస్ శాఖ పరిధిలో ఇలాంటి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.ఇక పూర్తి వివరాలోకి వస్తే 2024 జనవరి నెలలో రావాల్సిన బాలామృతం 484 బ్యాగులు అనగా ఒక్కో బ్యాగులో 8ప్యాకెట్ల చొప్పున 3872 ప్యాకెట్లు మాయంమవ్వడంతో అనంతపురం ఐసీడీఎస్ పీడీ నాగమణి ఆధ్వర్యంలో అప్పటి సీడీపీఓ ఉమాశంకరమ్మను పిలిపించి ప్రస్తుత సీడీపీఓ లలిత మరియు అంగన్వాడీ సూపర్ వైజర్లు, సిబ్బంది సమక్షంలో విచారణ చేపట్టారు.అంగన్వాడీ కేంద్రాల్లో 7 నెలలు నుంచి 3 సంవత్సరాలోపు చిన్నారులకు ప్రతినెలా 2.50 కిలోల పౌష్టికాహారం ప్యాకెట్ అందిస్తారు. ఇక్కడ పనిచేసిన అధికారులు, బాలామృతం ఏజెన్సీ నిర్వాహకులు కుమ్మక్కై చిన్నారులకు పంపిణీ చేయకుండా స్వాహా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.ఇదే విషయం మీడియాలలో రావడంతో దీనిపై లెక్క తేల్చాలని ఉన్నతాధికారుల ఆదేశాలు రావడంతో వ్యవహారం బయటకు వచ్చింది.అయితే అంతా కుస్తీ పట్టి బదిలీపై వెళ్ళిన అధికారిణి,సిబ్బందిని రక్షించే ప్రయత్నం చేశారనే ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి.అధికారులు కాగితాలలో ఇప్పటికి ఇప్పుడు లెక్కలు సరి చేసినా కంప్యూటర్ ఆన్ లైన్ అపద్దం చెప్పదన్నది ఏంత నిజమో,ఈరోజు వారిని కాపడడానికి నామ మాత్రపు తనీఖీలు నిర్వహించారన్నది అంతే నిజంగా కన్పిస్తోంది. అంతా సరిపోయిందని చేతులు దులుపుకున్న బాలమృతం బాలలకు అందించకుండా వారి కడుపుకొట్టి వీరి కడుపు నింపుకున్నారనేది అంతే నిజమని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతా సరిపోయేలా తనీఖీకి వచ్చిన అధికారులు చూశారన్నది అంగన్వాడీ సిబ్బంది ఐసిడియస్ కార్యాలయంలోనే గుస్సగుస్సలాడుకోవడం కొస మెరుపు.ఏది ఏమైనా శింగనమల ఐసీడీయస్ ప్రాజెక్టు పరిధిలో గతంలో అంగన్వాడీ సరుకులు అంగట్లో అమ్ముతున్నారని, కోడిగుడ్లు బ్లాక్ మార్కెట్ లో అమ్ముతుంటే రెడ్ హ్యాండేడ్ గా పట్టించిన ఇప్పటి వరకు ఆ నిజాలు అధికారులు మభ్యపెడుతూనే వున్నారంటే ఇక ఇలాంటి తనీఖీలు ఎన్ని చేపట్టిన ఏమిటి ప్రయోజనం అని ప్రజలు విమర్శిస్తున్నారు.

## ఎస్ఆర్ విద్యాసంస్థల్లో రోడ్డు సేఫ్టీపై అవగాహన



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాల బాలికల క్యాంపస్ లో రోడ్డు సేఫ్టీ పై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రయాణం చేస్తున్న సమయంలో హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి శివకుమార్, డీన్ రాధాకృష్ణ, ఏటీఎం జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల వైస్ ప్రిన్సిపాల్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలో పోలీసుల పల్లెనిద్ర

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలు,కాలనీలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా సమస్యలపై ఆరా తీశారు. సమస్యలు తీవ్రం కాకుండా ప్రారంభ దశలోనే పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండేలా అందరూ కృషి చేయాలి. అల్లర్లు, గొడవలకు దూరంగా ఉంటూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. త్వరలో ప్రారంభం కానున్న గణేష్ వేడుకలు ప్రశాంతంగా అందరూ సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని... ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలు , సైబర్ మోసాలు గురించి అవగాహన చేశారు. డిజిటల్ అరెస్టు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ ఫ్రాడ్స్ , తదితర మోసాలు గురించి వివరించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని...అపరిచితుల కాల్స్ , లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు.

## ప్రకృతి వ్యవసాయ మోడల్స్‌ను సందర్శించిన వైస్ ఛాన్సలర్



గుడిబండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని జవనడుకు, చిక్కటూర్పి గ్రామాలలో వైస్ చాన్సలర్ డా. రాజేంద్ర ప్రసాద్ గురువారం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా డిపిఎం లక్ష్మణ్ నాయక్ ఘనజీవామృతం, ద్రవజీవామృతం వంటి ఇన్‌పుట్ తయారీ విధానాలను ప్రదర్శించి వివరించారు. అనంతరం వైస్ చాన్సలర్ పీఎండీఎస్ మోడల్స్, ఏటీఎం మోడల్, ఎ గ్రేడ్ మోడల్స్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం రైతులకు ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ నవీన్ కుమార్, ఎంఎంటిఎల్ రమేష్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పెన్షన్ల రద్దుపై దద్దరిల్లిన జిల్లా కలెక్టరేట్

### – ఆపిన పెన్షన్లను పునరుద్ధరించాలని రోడ్డెక్కిన దివ్యాంగులు

### – ఆత్మహత్యకు పాల్పడిన దివ్యాంగుడు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ లో గురువారం ఉదయం నిర్వహించిన దివ్యాంగుల నిరసన కార్యక్రమంతో జిల్లా కలెక్టరేట్ దద్దరిల్లింది. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి రోడ్డును దిగ్బంధం చేశారు. దీంతో కిలోమీటర్ల మేర నగరంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల పెన్షన్లను పూర్తిగా అర్హులైన వారిని కాదని అనర్హులకు చోటు కల్పించి అర్హులైన వారి పెన్షన్లను తొలగించడంపై ఒక్కసారిగా దివ్యాంగులు తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట వారు బైఠాయించి ఏకంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అన్ని అర్హతలు కలిగిన దివ్యాంగులకు పెన్షన్లను రద్దు చేయడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ పెన్షన్లు తమకు అందించాలని వేడుకున్నారు. ఏకంగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన నేపథ్యంలో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. జిల్లా కలెక్టరేట్ నుంచి టీవీ టవర్ వరకు పూర్తిగా వాహన రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో నగరంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో పరిస్థితి చేయి దాటి పోవడంతో వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్ ను మళ్ళించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు తాము తమ నిరసనను కొనసాగిస్తామని వారు బైఠాయించి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి చేరుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిస్థితిని సమీక్షించారు. వారికి సంబంధించి అర్హులైన వారిని తిరిగి పెన్షన్ అందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

### దివ్యాంగుడి ఆత్మహత్యాయత్నం

కూటమి ప్రభుత్వం పెన్షన్ను రద్దు చేయడంతో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ఉద్దీప్ సింహ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తనకు అన్ని అర్హతలు ఉన్న కనీస అవగాహన లేకుండా తన పెన్షన్ ను రద్దు చేశారని తీవ్ర ఆగ్రహానికి వ్యక్తం అతను పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో గమనించిన స్థానికులు పోలీసులు అతనిని అడ్డుకున్నారు. అనంతరం అక్కడ ఉన్నవారు నీరు పోసి అతనిని రక్షించారు. అయితే అతని పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## అభినవ శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు

### – కరువుప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది చంద్రబాబే

### – కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చిన మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువు, మేజర్ న్యూస్: రాయలసీమ ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చిన అభినవ శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొని యాడారు. శ్రీ సత్య సాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ సమీపంలోని హంద్రీ నీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలకు గురువారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి స్థానిక పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి ప్రత్యేకంగా గంగ పూజ కార్య క్రమం నిర్వహించారు. హంద్రీనీవా కాలువలో పారుతున్న కృష్ణా జలాలకు వేద పండితులు మంత్రో చ్ఛరణాల మధ్య గంగకు పసుపు, కుంకుమ , సారే సమర్పించి పుష్పా భిషేకం చేశారు. అక్కడే పారుతున్న కృష్ణా జిల్లాలను తలపై గంగ నీళ్లు చల్లుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కరువు ప్రాంతమైన రాయలసీమకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంతా న్ని సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఇరిగేషన్ జిల్లా ఎస్ ఈ రాజా స్వరూప్, హెచ్ఎన్ఎస్ఎస్ జిల్లా ఎస్ ఈ వెంకటేశ్వర శెట్టి, పుట్టపర్తి నియోజకవర్గ కూటమి



పార్టీల కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్ర సాద్, టిడిపి నాయకు లు సాలక్క శ్రీని వాసులు , పార్టీ జిల్లా నాయకులు సామకోటి ఆది నారాయణ, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ ఒలిపి శ్రీనివాసులు , మాజీ సర్పంచ్ చంద్రశేఖర , సింగిల్ విండో అధ్యక్షులు ముమ్మినేని వెంకట రాముడు , బుక్క పట్నం సింగల్ విండో అధ్యక్షులు చెన్న కృష్ణ ,మారాల సింగిల్ విండో అధ్య క్షులు అప్ప స్వామి నాయుడు, గూనిపల్లి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , పుట్టపర్తి మండలం పెడబల్లి సింగల్ విందు అధ్యక్షుడు విజయ్ కుమార్ , పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజ నేయులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ పొందండి..

## పారిశ్రామిక వేత్తలుగా ఎదగండి

### – జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**శ్రీ సత్య సాయి జిల్లా, బ్యూరో మేజర్ న్యూస్ :** ఉచిత శిక్షణ పొందండి..పారిశ్రామిక వేత్తలు గా ఎదగండి అని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపు నిచ్చారు. గురువారం పుట్టపర్తి మండ లం బ్రాహ్మణ పల్లి నందు భారత ప్రభుత్వం గ్రామీణ మంత్రిత్వ శాఖ సహ కారంతో కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ను కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఐ. శ్రీనివాసులు తో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్, చేతన్ ముఖ్య అతి థిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ గ్రామీ ణ యువత తమకు ఇష్టమైన రంగాలలో ఉచితంగా శిక్షణ పొంది పారిశ్రామిక వేత్తలుగా ఎదగాల న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో శిక్షణా ఇప్పించి, ప్రతి కుటుంబ లో ఒకరిని పారిశ్రామిక వేత్తగా చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమ న్నారు. ఆ మేరకు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ను ఇక్కడ ఏర్పాటు చేశామ న్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి శిక్ష ణకు వచ్చి ఈ కార్య క్రమంలో పాల్గొన్న వారిని.. ఏ రంగంలో మీకు నైపుణ్యం కలిగి ఉందో అన్న వివరా లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు.

**శిక్షణా కార్యక్రమాల వివరాలు**

**పురుషులకు :** 2 వీలర్,మోటార్ సైకిల్ సర్వసింగ్, రిపేరు, సెల్ ఫోన్ సర్వేసింగ్, వినియో గము, ఫోటో వీడి యో గ్రఫి, ఎలక్ట్రికల్ హోమ్ వైరింగ్, ప్లంబింగ్, శానిటరి, ఎలక్ట్రికల్ మోటార్, పంపుసెట్ రిపేరు, టైలరింగ్ అండ్ డ్రెస్ డిజైనింగ్ (ఫర్ మెన్) సీసీటీవీ కెమెరా ఇన్ స్టాలేషన్ సర్వీసింగ్, కంప్యూట రైజ్డ్ అకౌంటింగ్ (ట్యాలీ)కి ఇంటర్,




డిగ్రీ పాసైనవారు అర్హులు.

**స్త్రీలకు :** టైలరింగ్ అండ్ డ్రెస్ డిజైనింగ్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, పెళ్లికూతురు మేకప్ , మెహందీ వర్క్, జ్యూట్ బ్యాగ్ తయారీ, కూరగాయల బ్యాగుల తయారీ, వస్త్ర చిత్రకళా ఉద్య మి (జర్దోషి, మగ్గం వర్క్), ఫ్యాబ్రిక్ పెయింటింగ్, అగరుబత్తిల తయారీ, క్రొవ్వొత్తులు తయారీ,కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ (ట్యాలీ). పచ్చళ్ళ, బేకరీ, ఉత్పత్తులు, మసాల పౌడర్లు తయారీ పై కార్యక్రమాలకు సంబంధించి 12 నుండి 31 రోజుల వరకు శిక్షణా ఇవ్వడం జరుగుతుంది.

**పై వాటిలో శిక్షణా పొందుటకు అర్హతలు**

అభ్యర్థులు శ్రీ సత్య సాయి జిల్లా, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారై ఉండాలి, 19 సంవత్సరం నుండి 45 సంవత్సరాలు లోపు మహిళలు పురుషులు అర్హులు, అభ్యర్థులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండాలి, అభ్యర్థులు కనీసం 10వ తరగతి పాస్ అయి ఉండవలెను, పై అంశాలలో ఉచితంగా శిక్షణా తో పాటు భోజనం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం ఎ.వి. రమణ కుమార్, డైరెక్టర్ ఎన్.శాంతి ప్రియ, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, నిరుద్యోగులైన మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## నోటీసులు అందుకున్న దివ్యాంగ ఫించన్‌దారులకు మరో అవకాశం : ఎంపీడీవో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** :దివ్యాంగుల ఫించన్లు పొందుతున్న లబ్దిదారుల అర్హతలను పున:పరిశీలనకు కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ ద్వారా నోటీసులు మాత్రమే అందించడం జరిగిందని... పింఛన్ల తొలగింపు కాదని.... అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా అర్హులై ఉండి.. పింఛన్ దారులకు కూడా ఎక్కడైనా నోటిసు లు వచ్చి ఉంటే... అలాంటి వారికి అప్పీలు చేసుకునేందుకు మరో అవకాశం ప్రభుత్వం కల్పించిందని అనంతపురము రూరల్ ఎంపీడీవో పి. దివాకర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా 17,694 మంది పింఛన్‌దారులు ఉన్నారన్నారు. ఇందులో దివ్యాంగ పింఛన్‌దారులు 3,132 మంది ఉన్నారని, ప్రస్తుతం 697 మంది దివ్యాంగ ఫింఛన్లు పొందుతున్న వారికి పున:పరిశీలన కోసం నోటిసులు అందచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వీరందరూ ఎంపీడీవో



కార్యాలయానికి తగిన ఆధారాలతో అప్పీలు దరఖాస్తు చేసుకుంటు న్నారని తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికి మళ్లీ ఆస్పత్రిలో డాక్టర్లు ఆధ్వర్యంలో పరిశీలించి... మళ్లీ సదరం సర్టిఫికెట్లు మార్పులు..చేర్పుల తర్వాత ... అప్పుడు దివ్యాంగ ఫింఛన్ల అర్హుల జాబితాను సచివాలయాలకు పంపిస్తారని తెలిపారు. వాటి ఆధారంగా దివ్యాంగులకు సచివాలయంలో ఫింఛన్లకు ధరఖాస్తు చేసుకుని మళ్లీ వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు పింఛన్ సొమ్మును పంపిణి చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. అనంతపురము రూరల్ మండలంలో దివ్యాంగ పింఛన్లను నోటిసులు అందచేసుకున్న ప్రతి ఒక్కరు అప్పీలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# సమస్యలు పరిష్కరించడమే కూటమి పార్టీ ధ్యేయం

**- ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి మాది బాధ్యత**
**- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందేలా చూస్తాం**
**- సచివాలయాల బాట పట్టిన పరిటాల శ్రీరామ్**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** మీసమస్యమా బాధ్యత కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీల పరిష్కారం కోసం ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సచివాలయాల బాట పట్టారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వినూత్నంగా శ్రీరామ్ మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం ఇప్పుడు శ్రీరామ్ సచివాలయాల బాటపట్టారు. ధర్మవరం పట్టణంలోని 25వ వార్డు పరిధిలోని పార్థసారధినగర్2, 30వ వార్డ్ పరిధిలోని దుర్గానగర్ సచివాలయాల వద్దకు స్వయంగా పరిటాల శ్రీరామ్ వెళ్లి అర్జీలను సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కూడా భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామన్నారు. దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై ఆందోళన వదన్నారు. అర్హత ఉన్న వారికి కచ్చితంగా పింఛన్లు పునరుద్ధరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సందా రాఘవ, పురుషోత్తం గౌడ్, టైలర్ గోపాల్, గడ్డం సూరి, చీమల రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధ అధిక వడ్డీ వ్యాపారి సాకే రాజశేఖర్ అరెస్ట్

**- నిందితుడిపై జిల్లా బహిష్కరణ వేటు**
**- ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** నిర్బంధ అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఎవరైనా సకాలంలో ఇవ్వకపోతే వారిపై దౌర్జన్యం దాడులు చేస్తున్న ధర్మవరం పట్టణానికి చెందిన ఎరికిల రాజా అలియాస్ ఎరికల రాజశేఖర్ అలియాస్ ఎర్రగుంట రాజా ను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం డీఎస్పీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డెప్ప తో కలిసి వివరాలు వెల్లడించారు. ఎరికల రాజా ఏడాది జులై 23వ తేదీ ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ లో గల దేవరశెట్టి భారతీయ ఇంటి పై తన అనుచరులతో దాడి చేసి బాధిత కుటుంబాన్ని తీవ్రంగా బెదిరించి రూ.7000 నగదు తీసుకెళ్లినట్లు డిఎస్పీ తెలిపారు. కేసులు ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చే కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు . నిందితుని వద్ద నుంచి మొబైల్ ఫోన్, రూ. కోటి రూపాయలు విలు వ చేసే భూ సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రం, రూ. 10 లక్షల విలువైన రెండు ప్రామిసరీ నోట్లు రూ.2700 నగదును స్వాధీనం చేసుకున్నామని డిఎస్పీ పేర్కొన్నారు. ఎరికల సాకే రాజశేఖర్ పై ఇప్పటికే పలు మర్డర్ మరియు వడ్డీ వ్యాపార దాడుల కేసులు నమోదైనట్లు డిఎస్పి తెలిపారు. ఇతనిపై రౌడీషీట్ ఉంద న్నారు. అదేవిధంగా పిడీ యాక్ట్ జిల్లా బహి ష్కరణకూడా చట్టపరంగా చర్యలు తీసు కో వడం జరుగు తుందన్నారు. ధర్మవరం సబ్ డివిజన్ పరిది.లో ఎవ రైనా నిర్బంధంగా అధిక వడ్డీ వసూలు చేయ డం గాని ఇవ్వక పోతే దౌర్జన్యాలకు దాడులకు దిగితే తమకు ఫిర్యా దు చేయాలని డిఎస్పి హేమంత్ కుమార్ పేర్కొన్నారు. పోలీసులు ప్రజ ల రక్షణ కోసం ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు.

# వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోండి - ఆర్డీవో



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 27వ తేదీన నిర్వహించుకునే వినాయక చవితి పండుగలు శాంతిహితంగా సాఫీగా ప్రజలందరూ జరుపుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వివిధ ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతిభద్రత ఏర్పాట్ల కోసం పోలీస్ శాఖ తగిన బలగాలను మోహరించాలని తెలిపారు. సీసీ కెమెరాలు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సహకారంతో నిమజ్జన కుంటలు, భద్రతా కంచెలు, లైటింగు, ప్రాణ రక్షణ పరికరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా వైద్యశాఖ తరపున అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యాలలో సిద్ధంగా ఉంచాలని అధికారులను వారు ఆదేశించారు. గణేష్ ఉత్సవ కమిటీలు పండుగను పర్యావరణ సహిత విగ్రహాలు, శబ్ద కాలుష్య నివారణ, నిబంధనల ప్రకారం జరుపుకోవాలని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలు కమిటీలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే పండుగను విజయవంతంగా శాంతియుతంగా నిర్వహించగలమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాల తహసిల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, అగ్నిమాపక, విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు ఉపాధికి ఎంతో ఉపయోగం- ఆర్డీవో



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు మహిళలకు ఉపాధితో పాటు జీవితములో మంచి సుఖశాంతులు లభిస్తాయని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎస్బిఐ కాలనీ నందుగల మానస గార్మెంట్స్ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు జిల్లా ర్యాంప్ కోఆర్డినేటర్ వెంకటేష్ ప్రసాద్, టిడిపి పట్టణ ఇన్చార్జ్ పరిసే సుధాకర్, టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ పురుషోత్తం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇటువంటి వృత్తికి సంబంధించిన ట్రైనింగ్ క్లాసులు ఉచితంగా ఇవ్వడం నిజంగా అభినందనీయమని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఎన్ఐఎం ఎస్ఎంఈ, ఏపిఎం ఎస్ఎంఈ వారి సహకారంతో పట్టణంలో మానస గార్మెంట్స్ కార్యక్రమము నిర్వహించడం శుభదాయకమన్నారు. ఇటువంటివి స్వయం ఉపాధిగా ఎదగాలన్న వారి కోసం ఒక్క నెల రోజులు పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు. అనంతరం మానస గార్మెంట్స్ అధినేత లక్ష్మమ్మ, ఇంచార్జ్ ఆర్ మానస మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి సెప్టెంబర్ 21వ తేదీ వరకు 30 రోజులు పాటు 90 మందికి ఉచితంగా ఈ రెండు కోర్సులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు ఇంచార్జ్ సీనా, మానస గార్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మంత్రి సత్యకుమార్ ఉమ్మడి జిల్లాకు రాక

**- పలు కార్యక్రమాలలో సుడిగాలి పర్యటన**



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంత జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ శుక్రవారం నుంచి రెండు రోజులపాటు సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. 22 వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 గంటలకు అనంతపురం, జెడ్పి మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 11:30 నిమిషాలకు సోమందేపల్లి, శ్రీ చౌడేశ్వరి కాలనీ,లో శ్రీ కృష్ణాష్టమి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:30 నిమిషాలకు ధర్మవరం మండలం కత్తేవారి కొట్టాలా గ్రామంలో శ్రీ కాటమయ్య స్వామి పూజ కార్యక్రమంలో హాజరవుతారు.సాయంత్రం 4:00 గంటలకు సానెవారిపల్లి హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువ వద్ద ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. శనివారం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణం, రామ్ నగర్ లో రోడ్లు మరియు మురుగు కాలువల శంకుస్థాపన మరియు పెంపుడు జంతువుల ఆసుపత్రి ప్రారంభం కార్యక్రమానికి హాజరవుతారని మంత్రి కార్యాలయం పేర్కొంది.

## మహిళా చట్టాలపై అవగాహన



**రొద్దం, మేజర్ న్యూస్ :** సమాజంలో మహిళలు కూడా పురుషులతో సమానమేనని అన్ని రంగాల్లో మహిళలకు సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణించగలరని అనంత శక్తి సొసైటీ అధ్యక్షురాలు సీఈఓ లావణ్య తెలిపారు. గురువారం మండలంలోని కందుకూర్లపల్లి గ్రామంలో అనంత శక్తి సొసైటీ సీఈఓ లావణ్య, సుశీలమ్మ ఆధ్వర్యంలో మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరుగుతున్న వివక్షత హింసపై నాటికను ప్రదర్శించి గృహహింస, బాల్య వివాహాలు, సమానత్వం, నిర్ణయ అధికారం, వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సొసైటీ సిబ్బంది పాలకవర్గ సభ్యులు, మహాశక్తి అధ్యక్షులు పాల్గొన్నారు.

## మెకానిక్ దారుణ హత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్యగుట్ట వద్ద గల ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సమీపంలో పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన పాల్యం ధనుంజయ (27) బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు డిఎస్పి హేమంత్ కుమార్ తో పాటు వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని హత్య చేయబడిన స్థలాన్ని వారు పరిశీలించారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ధనుంజయ మెకానిక్ వృత్తి చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవాడని వన్ టౌన్ సీఐ తెలిపారు. సిమెంటు ఇటుక పిల్లతో తీవ్రంగా దాడి చేయడంతో మృతి చెందడం జరిగిందని తెలిపారు. హత్యగావింపబడ్డ ధనుంజయకు ఎవరైనా శత్రువులు ఉన్నారా, పథకం ప్రకారం చేశారా అన్న కోణంలో వన్ టౌన్ పోలీసులు విచారణలు వేగవంతం చేశారు. సమాచారాన్ని కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



**రాప్తాడు మేజర్ న్యూస్** :మండల పరిధిలోని మరూరు గ్రామంలో దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి ఐ శ్రీ హర్ష హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అం బేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం సంతోషకర విషయం అని కలిసికట్టుగా ఉండి హక్కులను కాపాడుకోవాలని యువతకు పిలుపునిచ్చారు దళితసంఘం నాయ కులు నిర్మెట్ల ఎల్లన్న , మీనుగ రామాంజనేయులు , వంశీకృష్ణ , సహకార సంఘం అధ్యక్షులు గోపాల్ , కేశవ , సాకే నారాయణస్వామి , ముత్యాలప్ప, నరేష్ తదితర నాయ కులు గ్రామస్తులు పాల్గొన్నారు .

## మార్కెట్ యార్డ్ పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపిన విద్యధరణి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మార్కెట్ యార్డ్ నందు గోరంట్ల మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు భాద్యతలు స్వీకరించిన సందర్భంగా పాలక మండలికి మాజీ ఎంపిపి విద్య ధరణి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం గోరంట్ల మార్కెట్ యార్డ్ కు పాలక మండలిని ప్రకటించడం జరిగింది. మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ వైస్ చైర్మన్ వాల్మీకి తిరుపాల్ అలాగే మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గోరంట్ల మార్కెట్ యార్డ్ బాధ్యతలు తీసుకొనడం జరిగింది. ఈ సందర్భంగా వారికీ పుష్పమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధికి కృషి చేయాలని కోరుకుంటూ గోరంట్ల మండల మాజీ ఎంపిపి నిమ్మల విధ్య ధరణి కోరారు.

## కృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేయండి

### - మండల యాదవ సంఘం నాయకులు

### - నేడు వేడుకలకు హాజరుకానున్న మంత్రులు సవితమ్మ, సత్య కుమార్, ఎంపీ పార్థసారథి



సోమందేపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని యాదవులు నేడు జరిగే శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు పెద్ద ఎత్తు న హాజరై విజయ వంతం చేయాలని శ్రీ వేణుమాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంగం మండల నాయ కులు పిలుపు నిచ్చారు. శ్రీకృష్ణుడి స్థల ప్రాంగణంలో పాత్రికేయుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా మండల యాదవ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ హిందూ పూర్ రోడ్ హంద్రీనీవా కాలువ పక్కన నక్కల గుట్ట సమీపంలో శ్రీకృష్ణుడి స్థలంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా కృష్ణుడికి పూజా కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని, తీర్థ ప్రసాదాలు అనంతరం 12 గంటలకు కృష్ణుడి గుడి నిర్మాణానికి భూమి పూజ ఉంటుందన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ముఖ్య శ్రీకృష్ణుడి విగ్రహ ఊరేగింపు కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర మంత్రులు సవితమ్మ, సత్య కుమార్ యాదవ్, హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి హాజరుకానున్నారని తెలిపారు. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసామని తెలిపారు.

## రొళ్ల మండలంలో ఏకగ్రీవంగా యుటిఎఫ్ ఎన్నికలు



రొళ్ళ మేజర్ న్యూస్ :: రొళ్ళ మండల కేంద్రంలోని లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న ఎన్నికల పరిశీలకులుగా రొళ్ళ మండలం యుటిఎఫ్ కామ్రేడ్స్ సమావే శమై ఏకగ్రీవంగా యుటిఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గౌరవాధ్యక్షులుగా నాగరాజు,అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా. ఉషారాణి,. చిన్నికృష్ణ ,ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి అనిల్ కుమార్, ఆడి కమిటీ సభ్యులు ముస్క్ న్ వలి, నాగరూపకళ, శ్యాం ప్రసాద్, కార్యదర్శులు భాగ్యలక్ష్మి, నగేష్ ,కోమల అదేవిధంగా జిల్లా కౌన్సిలర్స్ గా మహేష్, జయరాం, పవన్,రవి కుమార్ ను వారు ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్షులు .మాలింగప్ప పాల్గొన్నారు.

## అటవీశాఖ సిబ్బందిని కిడ్నాప్ చేసి, వారిపై దాడి చేయడం అమానుషం

### -బాధ్యులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి





కదిరి, మేజర్ న్యూస్ : శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆయన అనుచరులు విధులు నిర్వహిస్తున్న అటవీ శాఖ సిబ్బందిని కిడ్నాప్ చేసి, వారిపై దాడి చేయడం అమానుషమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి తాలూ కా అధ్యక్షులు జి.ఫక్రుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయసం హరిప్రసాద్ పేర్కొ న్నారు. మంగళవారం రాత్రి శ్రీశైలం చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వ హిస్తున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రామా నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు మోహన్ కుమార్, గురవయ్య, డ్రైవర్ కరీముల్లాపై దాడి చేయడం అమానుషమని, ఇటువంటి సంఘటనలను తీవ్రంగా ఖండించారు. దాడికి గురైన వారం దరూ ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారున్నారు. దాడి చేసిన ఎమ్మెల్యే వారి అనుచరులపై కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి.ఎం,అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి, శ్రీశైలం ఎమ్మెల్యేపై చర్యలు చేపట్టాలని, దాడికి పాల్పడిన వారు తమ సిబ్బందికి క్షమా పణ చెప్పాలని, వారికి చట్టపరమైన శిక్ష అమలు చేయాలని ఓ ప్రకటనలో కోరారు.

## సాకే రామతీర్థ రాజీనామాను ఆమోదించని ఎమ్మెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మాదిగ హక్కుల పోరాట సమితి ( ఎమ్ హెచ్ పి ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే రామతీర్థ రాజీనామాను ఆ సంఘం రాష్ట్ర కమిటీ తిరస్కరించింది. కర్నూలు జిల్లాలో గురువారం జరిగిన ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటి సమావేశంకు జూటూరు రామాంజనేయులు అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలో సాకే రామతీర్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజీనామా గురించి చర్చించి వారి సలహాలు సూచనలు సంఘమునకు ఎంతో అవసరమని, అతని రాజీనామాను కమిటీ ఆమోదించదని యథా ప్రకారం ఆయన ఆరోగ్యం కుదుటపడిన తర్వాత సంఘంలో పనిచేయాలని తీర్మానించినట్లు సంఘం నాయకులు చియ్యేడు నారాయణస్వామి, కె ఎస్ రాము తెలిపారు.

# నేడు సినీ నటుడు మంచు మనోజ్ రాక







**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీ శైవ క్షేత్రం శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి దర్శనానికి ప్రముఖ ఆంధ్ర రాష్ట్ర సినీ నటుడు మంచు మనోజ్ మరియు వారి సన్నిహితుడు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతున్నట్లు ఆలయ ఎండోమెంట్ ఆఫీసర్ నరసింహారాజు, హేమావతి మాజీ సర్పంచ్ సదానంద కుమారస్వామి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై ప్రముఖ సినీ హీరో మంచు మనోజ్ మరియు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏది ఏమైనప్పటికీ మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హేమావతి గ్రామం హేంజేరు సిద్దేశ్వర స్వామి దర్శనానికి వస్తున్నట్లు తెలిసిన విషయం చాలా సంతోషంగా ఉందని స్థానిక నాయకులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, గొల్లమార్పపల్లి రామచంద్రప్ప, మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, నాగవనపల్లి మంజునాథ్, చెన్నప్ప, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ శివకుమార్, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, పంచాయతీ అధ్యక్షుడు తిప్పన్న తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పాత ఫోన్లతో నూతన యాప్ కష్టాలు

### - అంగన్వాడి కార్యకర్తలు నిరసన



చిలమత్తూరు మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తల వద్దనున్న పాత మొబైల్ ఫోన్లలో కొత్త యాప్‌లు ఇన్స్టాల్ కాక పోవడం, తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల పను లు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అంగన్వాడీలు వాపో యారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియూ ఆధ్వ ర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ఎన్ని కల ముందు యాప్ లతో పనిలేకుండా చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారం లోకి వచ్చిన తరువాత మాట తప్పిందని కార్యకర్తలు ఆరోపిం చారు. ఇప్పటికే ఉన్న యాప్‌లకు తోడు ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బాల సంజీవని 2.0 వర్షన్ కారణంగా పనిభారం మరింత పెరిగిందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ కోసం ఫొటో క్యాప్చర్ తప్పనిసరి చేయడం, ఒక్కో పనిని మూడు వేర్వేరు యాప్‌లలో అప్‌లోడ్ చేయాల్సి రావడం తమకు భారమైందని పేర్కొన్నారు. పైగా ఫేస్‌యాప్‌లో హాజరు నమోదు చేసిన రోజు లకు మాత్రమే వేతనం ఇవ్వడం మరింత అన్యాయమని కార్య కర్తలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్, అంగన్వాడి ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి శోభారాణి, మండల నాయకులు పద్మా వతి, రామ తులసి, సునీత, ఉషారాణి, పద్మ, ఇతర కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - ఎమ్మెల్యే కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీలు



హిందూపురం మేజర్ న్యూస్: - అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యం లో గురువారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్య దర్శి వీరయ్య కి అంగన్వాడి కార్మికు లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీరికి మద్దతుగా హిందూపురం సిఐటియు పట్టణ కన్వీనర్ వి.ఆర్.రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాము ,ప్రాజెక్టు అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనవి. రోజు రోజుకు పెరుగుతున్న ధరల అనుగుణంగా ఐఎల్ఓ సిఫార్స్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2014 నుండి ఇప్పటివరకు అంగన్వాడి కార్మికులకు వేతనం పెంచలేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 2019 నుంచి వేతనం పెంచలేదు.కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ కు ప్రతీ బడ్జెట్లోను కేటాయిం పులు తగ్గిస్తూ ఉన్నది.అంగన్వాడీలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ , బాల సంజుని యాప్ లనుండి మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ గురువారం అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు తెలిపి అవకాశం ఉన్నచో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని తెలియజేశారు, వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ఎమ్మెల్యే తరుపున వినతిపత్రం తీసుకొని ఈ సమస్యను ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ రామకృష్ణ, సెక్టర్ లీడర్స్ శిరీష ,నాగమ్మ ,పద్మ, రిహానా ,రజిని ,ఆయుష, ఇందిర ,సరిత ,సావిత్రి, చంద్రకళ ,శోభ ,సునంద, కేథరిన్ ,సుమేర తదితరులు పాల్గొన్నారు.

## పురంలో ఎన్బికె సేవా మిత్ర వాహనం ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణానికి చెందిన యుగంధర్ (చింటూ) తన మిత్ర బృందంతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఎవరైనా అనాథులు, రహదారిపై కనిపిస్తే వారికి వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించుట, వారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇలా పలు సేవా కార్యక్ర మాలు చేపడుతూ పట్టణంలో నూతన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే బాలకృష్ణ స్ఫూర్తితో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం గర్భిణీల అత్యవసర సేవలకు ఉచిత వాహనాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, బాలాజీ, ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ గర్భిణీల అత్యవసర వేళలో ఆసుపత్రికి వెళ్లడానికి వీలుగా రాత్రి 7గంటల నుండి, ఉదయం 7 గంటల వరకు ఎన్ బి కె సేవా మిత్ర వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# పోలింగ్ శాతం పెంచే చర్యలు చేపట్టాలి..

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాల యంలో ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నందు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం గురించి అన్ని రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు మరియు సూచనలు తెలుపవలసినదిగా కోరారు. జిల్లాలో బూత్ స్థాయి ఏజెంట్ల ను గుర్తించాలన్నారు. ఓటరు జాబితాలో తప్పులు గుర్తించి ఉంటే సదరు జాబితాను రాబోవు సమావేశానికి తీసుకు రావాలన్నారు.ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి వాటి జాబితాలను వెంటనే సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారికి సమర్పించాల న్నారు. సమావేశంలో ఇంచార్జి డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్, టిడిపి పార్టీ ప్రతినిధులు ఆదినారాయణ, బిజెపి కళ్యాణ్ కుమార్, బీఎస్పీ సుబ్బారాయుడు, కాంగ్రెస్ భరణి, ఆమ్ఆద్మీ నాగరాజు, సీపీఐ (ఎం), వైఎస్సార్ సిపి వెంకట్,రవి నాయక్, జనసేన అబ్దుల్లా పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు అన్ని నిబంధనలు పాటించాలి

## – పోలీస్ స్టేషన్లలో అనుమతులు తప్పనిసరిగా ఉండాలి : జిల్లా ఎస్పీ రత్న



పుట్టపర్తి.మేజర్ న్యూస్: ఈనెల 27 న వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లాలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో పోలీసు వారి అనుమతులు తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ రత్న తెలిపారు. పాటించవలసిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు గురించి ఎస్పీ వివరించారు. వినాయక ఉత్సవాల మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ విధానంలో అనుమతులు పొందాల న్నారు. వినాయక,విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళ/మండపాలు ఏర్పాటు చేసుకోవ డానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెల పాలని, గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయకచవితి పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుం డా శాంతియుత వాతావరణంలో ప్రశాం తంగా ప్రజలందరూ వినా యక చవితి పండుగను జరుపుకో వాలని ఎస్పీ ఆదేశించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# తిరుమలలో ఎటువంటి దుర్ఘటనను ఉపేక్షించేది లేదు

## – సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు..

## – మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర,,మేజర్ న్యూస్: తిరుమల విషయంలో ఎటువంటి దుర్ఘటనలు జరిగిన ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అమరావతిలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో భూమన కరుణాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి చైర్మన్లుగా ఉన్న సమయంలో వీవీఐపీ టిక్కెట్ల దుర్వినియోగం, అవినీతి, అక్రమాలు, అనవసర ఆర్భాటాలతో టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చరన్నారు. ప్రస్తుత చైర్మన్ బి.ఆర్. నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని, ఆయనకు కేటాయించిన 100 టిక్కెట్లలో 50-60 మించకుండా మాత్రమే వినియోగించినట్లు వివరించారు. సాధారణ భక్తులకు ఏ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు . సామాన్య భక్తులకు అన్నప్రసాదం, శుభ్రత, వసతి వంటి అన్ని సౌకర్యాలు మెరుగ్గా కల్పిస్తున్నారని, టీటీడీ ప్రతిష్ఠను కాపాడే దిశగా చైర్మన్, అధికారులు కట్టుబడి పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. గతంలో చైర్మన్ ఛాంబర్ చుట్టూ రాజకీయ హంగామాలు, బంధువుల ఆర్భాటాలు కనిపించేవన్నారు. కానీ ప్రస్తుతం నేడు బిఆర్ నాయుడు నాయకత్వంలో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం టీటీడీ ప్రతిష్ఠను కాపాడుతూ ముందుకు సాగుతుంటే, అనవసర ఆరోపణలు చేస్తున్నారని, భక్తుల విశ్వాసం దెబ్బతీయాలని ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని ఎం.ఎస్. రాజు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో టీటీడీని ఎంత దిగజార్చారో ప్రజలకు అందరికీ తెలుసన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం టిటిడి పునరుద్ధరణకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.

# ప్రజారోగ్యం కోసమే ప్లాస్టిక్ నిషేధం

## – మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధి నందు ప్లాస్టిక్ నిషేధ మును కచ్చితంగా పాటిం చాలని తద్వారా ప్రజరోగ్యం పరి రక్షణకు పాటుపడాలని మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ తెలియజేసారు. పట్టణములో ప్లాస్టిక్ నిషేధం అమలు ను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు దుకాణ ములు, బేకరీలు, పూల దుకాణములు కిరాన, కూరగాయ, హోట ల్లలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి ప్లాస్టిక్ నిషేధం అమలు చేయని వారిపై జరిమానా రు 5000/- లు విధించారు. ఈ కార్యక్రమము సచివాలయ శానిటరీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట



# నైపుణ్య పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

## – విద్యార్థుల ప్రతిభ వెలికతీతకు ఇండియా స్కిల్స్ కాంపిటీషన్స్

## – నైపుణ్య పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే నైపుణ్య పోటీలకు జిల్లాలోని యువతీ యువకులు రిజిస్టర్ చేసుకోవాలని సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్రీ టీఎస్ చేతన్ తెలియ జేశారు. గురువారం రెస్టి శిక్షణ కేంద్రంలో నైపుణ్య పోటీలకు సంబంధిం చిన పోస్టర్ ను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్రీ టీఎస్ చేతన్ ఆవిష్కరించారు. దీనిలో భాగంగా జిల్లా లోని 18 సంవత్సరాల నుంచి 25 సంవత్స రాల యువతీ, యువ కులు అందరూ ఈ నైపుణ్య పోటీలలో పాల్గొని వారి ప్రతిభ ను చూపించాల న్నారు. ఈ నైపుణ్య పోటీలు మొదటగా జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన వారికి రాష్ట్ర స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలో సెలెక్ట్ అయి న వారికి జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో సెలెక్ట్ అయిన వారికి అంతర్జాతీయ స్థాయిలో ఈ నైపుణ్య పోటీలు నిర్వ హించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభి వృద్ధి సంస్థ అధికారి బి.హరికృష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్ రమణ నాబార్డ్ డి డి ఎం. అనురాధ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రెండోరోజు ఉత్కంఠ భరితంగా వాజపేయి క్రికెట్ పోటీలు

**- స్వయంగా పర్యవేక్షించిన హరీష్ బాబు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో జరుగుతున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు రెండవ రోజు గురువారం హోరాహోరీగా సాగాయి. మొత్తం మూడు మ్యాచ్‌లలో ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించాయి. ఈ మ్యాచ్‌లను ప్రారంభించేందుకు బీజేపీ నాయకులు హాజరై జట్లకు ప్రోత్సాహం అందించారు. మొదటి మ్యాచ్‌లో గొట్లూరు వాల్మీకి లెవెన్స్ జట్టు మరియు జై శ్రీరామ్ జై హనుమాన్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది. ఈ మ్యాచ్‌ను బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర టాస్ వేసి ప్రారంభించారు. సమన్వయంగా ఆడిన జై శ్రీరామ్ జై హనుమాన్ జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్రహ్లాద్ రెడ్డి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. రెండవ మ్యాచ్‌లో ఫ్రెండ్స్ లెవెన్స్ మరియు సన్‌రైజర్స్ లెవెన్స్ జట్ల మధ్య కఠినమైన పోరు సాగింది. ఈ మ్యాచ్‌ను బీజేపీ నాయకులు అంబటి సతీష్ మరియు గుండా పుల్లయ్య టాస్ వేసి ప్రారంభించారు. గట్టి పోరాటంలో ఫ్రెండ్స్ లెవెన్స్ జట్టు దూకుడు ప్రదర్శించి 31 పరుగుల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యాలను ప్రదర్శించిన మంజునాథ్ ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. మూడవ మ్యాచ్‌లో సచిన్ లెవెన్స్ మరియు లక్ష్మీ నరసింహ అగ్రహారం లెవెన్స్ జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ మ్యాచ్‌ను బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భక్తవత్సలం నాయుడు మరియు నారా కొండయ్య చౌదరి టాస్ వేసి ప్రారంభించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో లక్ష్మీ నరసింహ అగ్రహారం లెవెన్స్ జట్టు 31 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అద్భుత ప్రదర్శనతో వెంకటేష్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. గురువారం జరిగిన ఈ మూడు మ్యాచ్‌లలో ఆటగాళ్ల ప్రతిభ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రహ్లాద్ రెడ్డి, మంజునాథ్, వెంకటేష్ తమ అద్భుత ప్రదర్శనలతో జట్ల విజయాల్లో కీలకపాత్ర పోషించారు. టోర్నమెంట్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చేందుకు బీజేపీ నాయకులు, క్రీడాభిమానులు విస్తృత సహకారం అందిస్తున్నారు. రెండవ రోజు మ్యాచ్‌లు విజయవంతంగా ముగియడంతో రేపు జరిగే మూడవ రోజు పోటీలు మరింత ఉత్కంఠభరితంగా సాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మంత్రి కార్యాలయ సిబ్బంది, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబాటు సతీష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యుడు భక్తవత్సలం నాయుడు, శ్యామ్ రావు, పోతుకుంట రాజు, జూటూర్ వెంకటేష్, నారా కొండయ్య చౌదరి, గుండా పుల్లయ్య, సోమ్లా నాయక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత

**- సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన కేంద్రం ప్రారంభంలో హరీష్ బాబు**





**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో కళాజ్యోతి సర్కిల్ వద్ద మునిసిపల్ భవనం పైన, మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన కేంద్రం ప్రారంభ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. యోగ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు యోగ సాధన కేంద్రాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఆరోగ్యకరమైన జీవనానికి యోగ మరియు ధ్యానం అమూల్యమైన సాధనాలు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతౌల్యం కోసం ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానాన్ని దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి అని అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం పట్టణ ప్రజలకు అందిస్తున్న ఈ యోగ సాధన కేంద్రం, స్థానికుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రతిరోజూ యోగ, ధ్యానం సాధనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ నిర్వాహకులు సాకే ఈశ్వరయ్య, సోమేశ్వర రెడ్డి, సాయి ప్రసాద్, బీజేపీ నాయకులు జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబాటు సతీష్, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, నాగభూషణ, పోతుకుంట రాజు, మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్, మూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ధర్మవరం పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం కోసం భద్రతా చర్యలు తీసుకోవాలి - డిఎస్పీ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** గుంతకల్లు పట్టణం నందు ఆగస్టు 30వ తేదిన జరగబోయే వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం పటిష్టమైన భద్రతా చర్యల కోసం ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు. అనంతపురం జిల్లా యస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గురువారం గుంతకల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గుంతకల్ డియస్పీ ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వన్ టౌన్ సీఐ మనోహర్, టూ టౌన్ సీఐ మస్తాన్ లతో కలసి గుంతకల్ పట్టణంలోని వినాయక నిమజ్జనం భాగంగా గుంతకల్ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతపెద్దల ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. వినాయక నిమజ్జనం ఘాట్, రైల్వే గ్రౌండ్, మండీ బజారు, కోదండరామస్వామి దేవాలయం ఏరియా, కసాపురం రోడ్డు, మెయిన్ రోడ్డు, బీరప్ప సర్కిల్, నిమజ్జనం పాయింట్ లను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పలు సూచనలు ఇవ్వడం అయినది. వినాయక ఘాట్ వద్ద బ్యారికేడ్లను ఏర్పాటు చేసుకొని, విగ్రహాలు నదిలోకి వేయడానికి తగినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలి. నిమజ్జనం జరిగే ప్రదేశంలో, నిమజ్జన ఊరేగింపు వెంట వెలుతురు కోసం కరెంటు లైట్లు జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాలి. వినాయక నిమజ్జనం ఊరేగింపు రూట్లలో విద్యుత్ తీగల అడ్డంగా లేకుండా చూసుకోవాలి. నిమజ్జనం ఘాట్లో వదిలేటప్పుడు క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలి. మద్యం సేవించినవారు, చిన్నపిల్లలు నిమజ్జనం ర్యాలీలో రాకుండా చూసుకోవాలి అని తెలిపారు. డీజే అధిక సౌండ్ సిస్టమ్ లకు ఎలాంటి పర్మిషన్ లేవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ రూరల్ యస్సై రాఘవేంద్ర, కసాపురం యస్సై వెంకటస్వామి, ప్రొబేషనరి యస్సై లు, గుంతకల్ పట్టణ నగర ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ముస్లిం మైనారిటి మత పెద్దలు, అంజుమాన్ కమిటీ సభ్యులు, గుంతకల్ క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.



# బాస్కెట్ బాల్ పోటీల్లో సుందరయ్య నగర్ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థినుల ప్రతిభ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ గణేష్ మునిసిపల్ ఉన్నత పాఠశాల, సుందరయ్య నగర్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు యశస్విని, అలేఖ్య బాస్కెట్ బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 14, 15, 16వ తేదీల్లో పిఠాపురం నందు కొణిదెల వెంకట్రావ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ ఏపీ స్టేట్ జూనియర్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ - 2025 నందు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు విజేతగా నిలవడం జరిగింది అని తెలిపారు. ఈ జట్టు తరపున బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థినులు యశస్విని, అలేఖ్య బాస్కెట్ బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరచి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు ఆటల పోటీల్లో కూడా రాణించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా వీరు బాగా రాణించి కన్నవారికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగశేఖర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రారంభం

**- ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేహెచ్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కౌన్సిలింగ్ కొరకు ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ ఆధారంగా డిగ్రీ మొదటి సంవత్సరం చేరదలచిన విద్యార్థులకు అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 26 వ తేదీ లోపు విద్యార్థుల%శీ%దరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రాసెసింగ్ ఫీజు కింద ఓసీలు రూ.400లు బీసీలు రూ.300లు ఎస్సీ, ఎస్టీ లు రూ.200లు చొప్పున చెల్లించవలసి వుంటుంది అని తెలిపారు. ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల ధ్రువ పత్రాలపరిశీలన ఈ నెల 25వ. తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించబడుతుంది అని తెలిపారు. కోర్సుల కళాశాల ఎంపిక కోసం వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవడానికి 24వ తేదీ నుండి 28 వరకు అవకాశం కలదు అని తెలిపారు. వెబ్ ఆప్షన్ మార్పు 29వ తేదీ, సీట్ల కేటాయింపు 31వ తేదీన జరుగనున్నాయి అని తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నాయి అని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేసుకోవడానికి కళాశాల లో అవకాశం కలదన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాలలో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సదరం సర్టిఫికెట్ పునరుద్ధరణకోసం దరఖాస్తు చేసుకోండి

**-ఎంపీడీవో వెంకట రంగారావు**

**తాడిమర్రి ,మేజర్ న్యూస్** మండలంలో గత కొద్ది కాలంగా దివ్యాంగుల పెన్షన్ పొందుతున్న వారు ఇటీవలే జరిగిన సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ నందు వారికి గతంలో ఉన్న సర్టిఫికెట్ లో వికలాంగు శాతం కంటే తక్కువగా వచ్చిన వారికి మళ్లీ ఒకసారి సదరం సర్టిఫికెట్ పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో వెంకట రంగారావు గురువారం నాడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పెన్షన్ సదరం సర్టిఫికెట్ పునరుద్ధరణ కోసం దరఖాస్తు తో పాటు వారు పాత సదరం సర్టిఫికెట్ ఆధార్ కార్డు పెన్షన్ కోల్పోయిన నోటీసు బియ్యం కార్డు జిరాక్స్ రెండు పాస్ ఫోటోలు జతపరిచి సంబంధిత సచివాలయంలో వారు వెల్ఫేర్ అసిస్టెంట్ కు దరఖాస్తు అందజేయాలని వారు వివరాలు సరిచూసుకొని తదుపరి ఎంపిడిఓ కార్యాలయంకు పంపుతారని తెలిపారు అంతేకానీ వినియోగ పెన్షన్ దారులు వ్యయ ప్రయాసలు ఒనర్చి ఎంపీడీవో కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని సంబధిత సచివాలయంలోనే వెల్ఫేర్ అసిస్టెంట్ అందించాలని ఆయన తెలిపారు

వినాయక పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

# వినాయక చవితి పీస్ కమిటీ సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** వినాయక చవితి సందర్భంగా గుంతకల్ వన్ టౌన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గుంతకల్ డీఎస్పీ శ్రీనివాసులు, వన్ టౌన్ సీఐ మనోహర్, టూ టౌన్ సీఐ మస్తాన్ రావు, రూరల్ మరియు కసాపురం ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గుంతకల్‌లోని అన్ని మతాలకు చెందిన మత పెద్దలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు మున్సిపాలిటీ అధికారులు, ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది, పోలీస్ విభాగం మరియు ఇతర శాఖల అధికారి లందరూ వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేయబడింది.



# అందరి సహకారంతో తిమ్మప్ప ఆలయాన్ని అభివృద్ధి చేద్దాం

## - ఎమ్మెల్యే అమిలినేని

### తిమ్మప్ప స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని విట్లంపల్లి గ్రామంలో గ్రామస్తులు, ఎండోమెంట్ అధికారులు అందరితో కలసి తిమ్మప్ప స్వామి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని, అలాగే కొండపైకి అవసరమైన మెట్లు మార్గం ఎలా చేస్తే బాగుంటుంది, అనేది ఒక ప్రణాళికతో గ్రామస్తులు రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి గ్రామంలో కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే



అమిలినేని సురేంద్ర బాబు, స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ నాయకులతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. తిమ్మప్ప స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా వీ అదెప్ప, సభ్యులుగా కొలకనూరి సుధాకర్, కురుబ రామచంద్రప్ప, పంచాంగం మంజునాథ్, ముత్రాసి నాగమణి, కురుబ కొమురక్క, హరిజన ధనుంజయ, ఎక్స్ అఫీసీయో సభ్యులుగా పూజారి దొనప్పల చేత ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అక్కడే ముక్కన్న స్వామి ఆలయ గర్భగుడి నిర్మాణం చేయించాలని, ఎంపీ నిధులతో మంజూరైన కమ్యూనిటీ భవనం అసంపూర్తిగా ఆగిపోయిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణం పూర్తయ్యేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, టిడిపి సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పింఛన్ తొలగించడం పట్ల దివ్యాంగుడు ఆత్మహత్యాయత్నం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన దివ్యాంగుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉద్దీప్ సింహ అను గురువారం అనంతపురం కలెక్టరేట్ వద్ద తోటి దివ్యాంగులతో కలసి, ప్రభుత్వం పింఛన్ల తొలగింపు పట్ల చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని, తన చావుతో అయినా ప్రభుత్వానికి కనువిప్పు కావాలని, ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. వెంటనే అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది అడ్డుకొని వెంటనే తనపై నీరు పోసి ఆత్మహత్యాయత్నన్ని భగ్నం చేశారు.

# అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలను తక్షణమే పెంచాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.లోకేష్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్నటు వంటి అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలను పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు లోకేష్ డిమాండ్ చేశారు. గురువారం అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ దేశవ్యాప్తంగా తలపెట్టినటువంటి బ్లాక్ డే సందర్భంగా తమ న్యాయమైనటువంటి సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో డి. హీరేహాళ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై అరగంట పాటు మానవహారంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్. లోకేష్ మరియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టర్ లీడర్లు రుబీనా, అనురాధలు మాట్లాడుతూ, అంగన్వాడి వర్కర్లకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి ఎఫ్ఆర్ఎస్‌యాప్‌ను రద్దు చేయాలని, కనీస వేతనాలను పెంచాలని, ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అంగన్వా డి వర్కర్లకు వర్తింపచేయాలని, గ్రాటివిటీ జీవోలో ఉన్నటువంటి తప్పిదాలను సరిచేసి కొత్త జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమై నటువంటి సమస్యలను తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ పోరాటాలను రానున్న రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ రుబీనా, అనురాధ లీడర్లు, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.




# ఎఫ్ఆర్ఎస్ రద్దుకై అంగన్వాడీ ఉద్యోగుల నిరసన

కుందుర్పి, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులకు ఇబ్బందిగా ఎఫ్ఆర్ఎస్ మారిన రద్దుకై అంగన్వాడి ఉద్యోగులు గురువారం ఆందోళన నిర్వహించారు. సిఐటియు రాష్ట్రసమితి పిలుపు మేరకు మండల కేంద్రమైన కుందుర్పిలో అంగన్వాడీ ఉద్యోగులు నిర్వహించిన బ్లాక్ డేలో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రం వద్ద సిఐటియు నాయకురాలు భాగ్యమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు నల్లదుస్తులు ధరించి నిరసన తెలియజేశారు. అనంతరం సిఐటియు నాయకురాలు భాగ్యమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగనవాడీలకు వేతనాలు పెంచలేదు. ఆంధ్ర రాష్ట్రంలో వేతనాలు పెంచకపోగా పనిభారం పెరిగింది. గత ప్రభుత్వంలో జూలైలో జరిగిన సమ్మె సందర్భంగా వేతనాల పెంచుతామని ప్రభుత్వం హామీ ప్రకటించిన ఇప్పుడు కూటమి దానిని పట్టించుకోవడం లేదని ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు పని చెయ్యడం లేదని దీంతో యాప్స్ ద్వారా పని చేయడానికి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కావున అంగనవాడీ లకు నాణ్యమైన 5జి మొబైలు ఇవ్వాలని, అంగనవాడీ లకు కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సువర్ణమ్మ, కరియమ్మ, రాధమ్మ, గంగమ్మ, నాగమణి, పార్వతి, పల్లవి, ఉమా, కవిత, కవిత, చిట్టి, మండలంలోని అంగనవాడీలు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తల ధర్నా



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం దగ్గర అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం మండల నాయకురాలు మారుతమ్మ, చంద్రకళ, అరుణ మాట్లాడుతూ మా న్యాయమైన కోరికలను అమలు చేయాలని, మా అంగన్వాడి కార్యకర్తలకు నెలకు రూ.26,000లు కనీసవేతనం ఇవ్వాలని, కేంద్రం బడ్జెట్ ను త్వరలోనే విడుదల చేయాలని, మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని ఇలా న్యాయమైన సమస్యలను తీర్చాలని తహసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు అంగన్‌వాడి వర్కర్ల మెమొరాండం



కంబదూర్, మేజర్ న్యూస్ : అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, గ్రాట్యుటీ జిఓలో మార్పులు చేయాలని కోరుతూ గురువారం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు అంగనవాడి వర్కర్లు, ఆయాలు కలిసి మెమొరాండం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుండి నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదు. ఈ కాలంలో పనిభారం పెరిగింది. 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు. అయినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచెయ్యడం లేదు. పోషణ ట్రాక్టరు, బాలసంజీవిని యాప్స్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా వుంది. కానీ అధికారులు లబ్దిదారులకు ఫోటోక్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరుకులు అన్నీ ఒకసారిగా రావడం లేదు. నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్దిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారు. ఆఫ్లైన్లో అంగన్వాడి సరుకులు ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేస్తున్నారు. కావున అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి. అన్ని యాప్స్ కలిపి ఒక యాప్ మార్చుచేయాలి, సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు ఇవ్వాలి. 5జి నెట్ ఇవ్వాలని, ప్రధానమంత్రి మాతృవందన పథకాన్ని కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదు. గ్రాట్యుటీ జి.ఓలో మార్పు చేయాలి, హెల్పర్ల ప్రమోషన్లు గైడ్లైన్స్ రూపొందించాలని కోరుతున్నాము. వెంటనే అంగన్వాడీ యూనియన్లు చర్చలకు పిలిపి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీలు నెంబర్లు ఎస్ నాగేంద్ర, కే శకుంతల, జె రమాదేవి, కే కాంతాయని తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ ను కలిసిన ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చల్లా కిషోర్ చౌదరి



కంబదూర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ట్రెజరీ, మరియు లెక్కల శాఖకు సంబందించిన నూతనంగా నిర్మించుచున్న కార్యాలయాల భవనాలకు నిధులు చెల్లింపులు ఆగిపోవడంతో నిర్మాణాలు జరగక ఆగిపోయాయి. అందులో అనంతపురం జిల్లా కంబదూరు సబ్ ట్రెజరీ కార్యాలయం దగ్గర దాపుకు దాక పని పూర్తి అయిందని మిగిలిన పని పూర్తి అయి భవనంలో కార్యకలాపాలు జరగనున్నట్లు గవర్నమెంట్ తో ఫైనాన్స్ ప్రిన్స్ ఫుల్ సెక్రటరీ తో రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి అసంపూర్తి ఉన్న భవనాలు పూర్తి అయ్యేల చర్యలు గైకొనాలని గురువారం కళ్యాణదుర్గం నూతన ఎన్జీవో భవన ప్రారంభోత్సవంకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణలను మర్యాద పూర్వకముఖంగా కలసి ఈ సమస్యలు అయన దృష్టికి తీసుకొనివెళ్లారు. జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పెనుబోలు శంకర్ నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, జిల్లా కార్యదర్శి మహేష్ రెడ్డి, దంపెట్ల శ్రీనివాసులు, రమేష్, అరవింద్ సాయి కలరు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరీ చంద్రమోహన్, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పాతి రెడ్డి, రవికుమార్, వెంకటేష్ బాబు కూడా అభినందనలు తెలిపారు.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం : గుమ్మనూరు ఈశ్వర్



గుత్తి, మేజర్ న్యూస్ : అధైర్య పడొద్దు పార్టీ కోసం కష్టపడి న ప్రతి కార్యకర్తకు గుమ్మనూరు కుటుంబం అండగా ఉంటుందని గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ భరోసానిచ్చారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంతకల్లు ప్రవేటు అసుపత్రిలో చికిత్స పొందుతున్న కొత్తపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వెంకటరాముడుని అసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆతని అరోగ్యపరిస్థితి ని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వెంకటరాముడు వైద్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు చూసించారు. మేమున్నాం ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. అయన వెంట నారాయణ స్వామి, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ కేంద్రంలో శంకరప్ప తోట వీధి లో గల గాజులపల్లి గద్దం హనుమంతరాయుడు నూతన గృహప్రవేశానికి హాజరైన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉన్నం మారుతి చౌదరి, దురదకుంట గ్రామ సర్పంచ్ గరికపాటి అరుణ సురేష్ టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుది మోసపూరిత పాలన

**- వైఎస్ఆర్సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబుది మోసపూరిత పరిపాలన అని వైఎస్ఆర్సీపీ మాజీఎంపీ, పీఏసీ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. గురువారం కంబదూరు మండలంలోని రాళ్ళ అనంతపురం, గ్రామంలో కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యములో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేయించి అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాళ్ళ అనంతపురం, గ్రామంలో ఇంటింటికీ వెళ్లి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి, వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, కళ్యాణదుర్గం ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు కిరణ్, కంబదూరు మండల ఎంపిపి లక్ష్మీదేవమ్మ తనయుడు రాళ్ళ అనంతపురం భీమేష్, కంబదూరు మండల రూరల్ కన్వీనర్ కదిరి దేవరపల్లి హను మంతరాయుడు, రాళ్ళ అనంతపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అమర్, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, కిరీటి యాదవ్, కంబదూరు మండలం కో ఆప్షన్ మెంబర్ ఫయాజ్, ఐపార్లపల్లి పాతలింగ్, కంబదూరు టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, ఇందాద్, మాజీ సర్పంచ్ రాళ్ళపల్లి అదెప్ప, శ్యామంత రెడ్డి, చెన్నంపల్లి మల్లారెడ్డి, రాళ్ళ అనంతపురం శంకర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా

**డిప్యూటీ ఎమ్మార్వో సుబ్బలక్ష్మికి వినతి పత్రం అందజేత**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి యూనియన్ (సీఐటీయూ) నాయకులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, డిప్యూటీ ఎమ్మార్వో సుబ్బలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, అంగన్వాడి యూనియన్ నాయకులు రేష్మ, గంగా, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా వుంది. కానీ అధికారులు లబ్ధిదారులకు ఫోటోక్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరుకులు అన్నీ ఒకసారిగా రావడం లేదు. నెట్ సిగ్నలేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు సీఐటీయూ పట్టణ అధ్యక్షులు జగదీష్ నాయకులు తిమ్మప్ప, అంగన్వాడి యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా బీబీ జైనబ్బీ అమ్మవారి షంషేర్ గ్రామోత్సవం

**తాషా వాయిద్యాల నడుమ పురవీధుల్లో షంషేర్ ఊరేగింపు**

**పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు... ఆకట్టుకున్న ఖవ్వాలి పోటీలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన పాక్ దామన్ హజ్రత్ సయ్యదున్నిసా బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు గురువారం ఉరుసు ఉత్సవాల్లో భాగంగా అర్ధరాత్రి నుంచి ఉదయం 7 గంటల వరకు అమ్మవారి షంషేర్ వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. తొలుత పామిడి భాష సాబ్ అంగడి నుంచి షంషేర్ శుభ్రపరచి రాయదుర్గం బుడెన్ సాబ్ ఇంటి నుంచి తాషా వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లిన షంషేర్ ఉదయం అమ్మవారి దర్గాకు చేరింది. దర్గా కమిటీ ప్రతినిధులు, ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో షంషేర్ శుభ్రపరచి అశ్వంపై ( గుర్రం ) ఉంచి, అనంతరం తాషా వాయిద్యాల నడుమ షంషేర్ ను గ్రామ పురవీధుల వెంబడి ఊరేగించారు. బీ బీ జైనబ్బీ అమ్మవారి షంషేర్ దర్శించుకునేందుకు భక్తులు పురవీధుల వెంబడి పెద్ద ఎత్తున పోటెత్తారు. రబ్బాని బ్యాండ్ వారి మేల తాళాలతో బాణాసంచా కాల్చుతూ ముస్లిం యువత కేరింతలు కొట్టారు. షంషేర్ గ్రామోత్సవం పట్టణంలోని గాంధీ బజార్ మీదుగా బ్రాహ్మణ వీధి, చెంగల వీధి, వడ్డే కాలనీ, పాతపేట మీదుగా దర్గాకు చేరింది. తదుపరి షంషేర్ ను దర్గాలోని అమ్మవారి సన్నిధికి చేర్చి మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు హిందూ ముస్లిం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మతసామరస్యాన్ని చాటుకున్నారు. ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని షంషేర్ దర్శనార్థం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవారి జీవ సమాధిని దర్శించుకుని, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, బీబీ జైనబ్బీ అమ్మవారికి కోర్కెల గాజులు సమర్పించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉరవకొండ అర్బన్ సిఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు హొతూరు భాష, కార్యదర్శి జి ఎం ఎస్ షాకీర్, ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్, ట్రెజరర్ జండా జిలాన్ భాష, బొంబాయి సేటు, టీం మేనేజర్ బళ్లారి సాదిక్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

**పోస్టర్ లను విడుదల చేసిన మండల శాఖ**

**సిపిఐ మండల కార్యదర్శి బండారి శివ**



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరులో మండల కేంద్రంలో గురువారం 28వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను విడుదల చేసినట్లు ఆత్మకూరు మండల సిపిఐ కార్యదర్శి శివ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా సీపీఐ మండల కార్యదర్శి బండారి శివ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఈ నెల 20వ తేది నుండి 25వ తేదీ వరకు మహాసభలు ఘనంగా జరుగునున్నాయని జిల్లా నుండి కలవు రైతులు సిపిఐ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని, పేర్కొన్నారు. అంత కాకుండా దున్నేవానికి భూమి హక్కులు కల్పిం చాలని, పేదలకు సమాన హక్కులు కల్పించాలని, శివా యజమ భూములు పేదలకు పంచాలని, మిలిటెంట్ ఉద్యమాలు చేసింది సీపీఐ ఎర్రజెండానే అనేక మంది ఉద్యమాల పోరుబాటలో అమరులయ్యారు. వారు త్యాగాలను స్మరించుకుం దాము, ఈ మహాసభలలో పేదల అభ్యున్నతి కోసము, రైతాంగ సంక్షేమ పోరుబాట అంశాలపై, కరువు జిల్లా అనంతపురం నీటి ప్రాజెక్టుల నిధులు సాధనకు, జిల్లాలోని మద్దతు ధర పంటల భీమా పేదలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలపైన అనేకమైన అంశాలపై మహాసభదృష్టికి తీసుకెళు న్నట్లు ఆయన తెలిపారు. అక్కడ తీర్మానలలో పొందుపంచుకోని ఉద్యమ కార్యాచర ణాన్ని ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, శ్రామజీవులు, సీపీఐ నాయకులు కార్యకర్తలు వామపక్ష సానుభూతి పరులు ఒంగోలు జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలిరావాలని పిలుపు నివ్వడమె నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతమ్మ కృష్ణమూర్తి, ముత్యాలు, సనప రామాంజనేయులు, రామన్న, బాబయ్య, వెంకటేశులు, పాల్గొన్నారు.

## అంగన్వాడిలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి - వేతనాలు పెంచాలి



**కణేకల్, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని అంగన్వాడి యూనియన్ నాయకురాలు రామాంజనమ్మ, పార్వతి అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకురాలు రామాంజనమ్మ, పార్వతి మాట్లాడు తూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, ఎఫ్ ఆర్ ఎస్ రద్దుచేయాలని, మిగిలిన 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్లో రిలాక్షేషన్ ఇచ్చి మెయిన్ వర్కర్లుగా మార్చాలని ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదని అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచెయ్యడం లేదని, పోషణ ట్రాక్టరు, బాలసంజీవిని యాప్స్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదునీ, కానీ అధికారులు లబ్ధిదారులకు ఫోటోక్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంగన్వాడీలకు మినీ వర్కర్లను క్వాలిఫికేషన్లో రిలాక్షేషన్ ఇచ్చి మెయిన్ వర్కర్లుగా మార్చాలి, అన్ని యాప్లు కలిపి ఒక యాప్ మార్చుచేయాలి, సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు ఇవ్వాలి, 5జి నెట్ ఇవ్వాలని, ప్రధానమంత్రి మాతృవందన పథకాన్ని కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదని గ్రాట్యుటీ జి.ఓలో మార్పు చేయాలి, పై సమస్యలునీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రామాంజినమ్మ, కార్యదర్శి పార్వతి, సెక్టర్ లీడర్స్ యశోద నాగరత్న అంగన్వాడిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముఖాల్లో ఆనందం చూడడమే పరిటాల ధ్యేయం

**మహిళల సంక్షేమమే టిడిపి లక్ష్యం**



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు మేనిఫెస్టో ప్రకారం హామీలను అమలు చేస్తూ, మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి నిమిషం కృషి చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సేవలో కృషి అమోఘమైనదని రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీత పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని గొరిదిండ్ల గ్రామంలో 11 బార్ ముప్పై మూడు తేదీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటివరకు రైతుల కన్నీటిని తుడవడం కోసం రైతులు పండించే పంటలకు లో వోల్టేజ్ కారణంగా దెబ్బతింటున్న నేపథ్యంలో రైతుల ఫిర్యాదు మేరకు విద్యుత్ ఉప కేంద్రాలను ఇప్పటివరకు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పరిటాల సున్నితమ్మ పేర్కొన్నారు. ఇప్పటివరకు గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రైతులకు ఏమాత్రం ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేయలేదని అధికారం చేపట్టిన ఏడాదిన్నరలోగానే గోరి దిండ్ల ముట్టాలా డీకే తండా పపం పల్ల గ్రామాల రైతుల ఆశలు పండించేందుకే నేడు గుర్తిండ్ల గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మించి ప్రారంభించారమైందని ఆమె పేర్కొన్నారు. . అనంతరం విద్యుత్ శాఖ డీఈ మాట్లాడుతూ అనుకున్న సకాలంలోనే ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మక్కు, మండల టిడిపి ఇన్చార్జ్ బాలాజీ సహకారంతో, కాంట్రాక్టర్ ఎంతో చొరవ తీసుకొని గొరిదిండ్ల గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు ముట్టాల, పాపం పల్లి, డీకే తండా రైతులకు కూడా విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించే ప్రతి విద్యుత్ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తర్వాత మండల టిడిపి కన్వీనర్ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లు వచ్చేసిన అభివృద్ధి పనుల నామమాత్రమైతే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన హామీలను కాకుండా, నియోజకవర్గ ప్రజలకు రైతులకు మహిళలకు అండగా ఉంటూ అభివృద్ధి పనులు చేస్తూ రైతుల పాలిట కల్పవల్లిగా మారిన మన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సేవలు అమోఘమైనవన్నారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూదానం చేసిన పోతన్న, కుమారులను, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు మండల టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ శేఖర్, డిప్యూటీ ఇంజనీర్లు రవిశంకర్, రంగస్వామి, అసిస్టెంట్ విద్యుత్ శాఖ ఇంజనీర్లు దాస్, నాగరాజు, విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు, ఏపిఎం పద్మావతి, వెలుగు సిబ్బంది, మండల టిడిపి ఇన్చార్జ్ ధర్మవరపు బాలాజీ, సీనియర్ టిడిపి నాయకులు అనిల్ చౌదరి, సునీల్ చౌదరి, మాజీ సర్పంచ్, రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు రఘునాథ్ రెడ్డి, బాల నాయక్, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మండల కన్వీనర్ బోయ గంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, జెడ్పిటిసి సభ్యులు కుళ్లాయప్ప, మాజీ కన్వీనర్లు కృష్ణమోహన్ చౌదరి, వేణుగోపాల్, సూర్యనారాయణ, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళ ఆనంద్, విశ్వబ్రాహ్మణ సూర్యనారాయణ ఆచారి, బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు కందుల ఓబుల పతి, అక్కులన్న, రామదాసు, అంకెఆనంద్, పూల ఓబులపతి, ఎన్.బి.కె బాబా, మైనార్టీ సెల్ చికెన్ వలీ, ఎస్సీ ఎస్టీ సెల్, టిడిపి అనుబంధ సంఘ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని వెలుగు కార్యాలయ అధికారులు

నల్లమాడ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం లో పనిచేసే సిబ్బందికి సమయపాలన లేదా? సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కార్యా లయంలో పనిచేసే ఓ స్థాయి అధికారి కింది స్థాయి సిబ్బందికి నేర్పించాల్సింది పోయి ఆయనే తప్పుదోవ పట్టడం ఆశ్చర్యానికి వంకింత అవుతు న్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. 10.30 గంట లకు రావాల్సిన అధికారులు 12 గంటలైనా కార్యాలయానికి రాకపోవడంతో మహిళా సంఘాల గ్రూపులకు సంబం ధించిన లావాదేవీల తదితర, సంతకాల కోసం వేచి చూడాల్సి వస్తోందని, ప్రతి రోజు ఈ విధంగానే ఈ కార్యాలయ సిబ్బంది పనిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఏపిఎం వివరణ కోరగా పొంత న లేని సమాధానాలు ఇవ్వడం జరిగింది. నల్లమాడ లోని ఓ మహిళా గ్రూప్ రుణాల కోసం ఉద యం 10 గంటల నుం చి 12 గంటల వరకు కార్యాలయం ఆవర ణంలో వేచి చూసిన ఎవరు కార్యాలయానికి తలుపులు తీసే నాథుడే లేడని ఆ మహిళా గ్రూపు సంబంధించిన మహిళలు ఆరోపణ చేస్తున్నారు. ఇదే విషయాన్ని జిల్లా డి ఆర్ డి ఏ పిడి దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రజలకు మహిళా సంఘాలకు అందు బాటులో ఉండి సేవలందించాల్సిన అధికారులు బాధ్యతా రహితంగా ఉన్నవా రిపై విచారణ నిర్వ హించి చర్యలు తీసు కుంటామని వివరిం చినట్లు వారు తెలిపారు. నల్లమాడ మండలంలో స్థానిక వెలుగు కార్యాలయం లో పలుకుబడి కలిగిన వ్యక్తులకు మాత్రమే ఆ అధికారి అందుబాటు లో ఉండి వారికి స్వామి కార్యం సౌకర్యం నెరవేరుస్తు న్నట్లు కార్యాలయంలో ఉన్న సిబ్బంది గుంపు మంటున్నారు. గతంలో అనేకమంది పనిచేసిన ప్రభుత్వం నిర్దేశించిన నియమా వళి ప్రకారం వారికి రుణాల అందించే వారిని. ప్రస్తుతం అలా కాకుండా లక్షల బకాయి ఉన్న వారిని మాట్లాడకుండా తులమో పునమో ఉన్న సంఘాలపై ఒత్తిడి చేసి మానసి కంగా ఇబ్బం దులకు గురి చేస్తున్నారని పలు మహిళా సంఘాల గ్రూపులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నాయి. ఉన్న తాధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా మహిళా సంఘాల గ్రూపు సభ్యురాళ్ళు డిమాండ్ చేస్తున్నారు.

## డిసిఎంఎస్ ద్వారా 280 ప్యాకెట్ల యూరియా పంపిణి




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో అనంతపురము రూరల్, కూడేరు, రాప్తాడు, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె మండలాలకు చెందిన 140 మంది రైతులకు 280 ప్యాకెట్లు యూరియాను అధికారులు పంపిణి చేశారు. అనంతపురము రూరల్ మండలంలో నారాయణపురం, కాట్నేకాలువలో రైతులకు అవసరమైన యూరియా పంపిణి చేయడం జరిగిందని, శుక్రవారం మండలంలోని ఎక్కువ గ్రామాలల్లోని రైతు భరోసా కేంద్రాల యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు యూరియా పంపిణి చేస్తామని రూరల్ ఏవో వెంకటకుమర్ తెలిపారు. అనంతపురము రూరల్ మండలంలోని గ్రామాలల్లో ప్రజలకు ఎక్కుడైనా యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఏవో కార్యాలయంలో లేదా, రైతు సేవా కేంద్రాలలో సంప్రదిస్తే వెంటనే అవసరమైన యూరియా అందించడానికి చర్యలు తీసుకుంటామని ఏవో వెంకటమర్ తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి – ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ కు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ కోరారు. గురువారం జిల్లా దానికి విచ్చేసిన ఏపీ ఎన్జీవో అధ్యక్షులు విద్యాసాగర్ , ప్రధాన కార్యదర్శి రమణ , విజయవాడ టౌన్ కమిటీ సభ్యుల రమేష్, ప్రసాద్ లను పంచాయతీ కార్యదర్శుల సమైక్య ఆధ్వర్యంలో పుష్ప గుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శుల పై పని ఒత్తిడి, ఎదుర్కొంటున్న సమస్యలు, సర్వీస్ అంశాలు, పదోన్నతులపై ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు విన్నవించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, జిల్లా సభ్యులు నాగరాజు, అభిదుల్ల, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి,హరి కుమార్, చరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణకు చర్యలు

### మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు అవుట్రీచ్ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప




**అనంతపురము, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణ పార్ట్ 2 ఆర్డర్ అంశాలపై సంబంధిత రెజిమెంట్ ఆర్మీ రికార్డు ఆఫీసుల ద్వారా వేగవంతమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప తెలిపారు. ఈ మేరకు మద్రాస్ రెజిమెంట్ లో పని చేసి రిటైర్ అయిన మాజీ సైనికులు, యుద్ధవీరుల వీర నారీల సమస్యల పరిష్కారం కోసం మద్రాస్ రెజిమెంట్ (వెల్లింగ్టన్) ఆర్మీ రికార్డ్ ఆఫీసు అధికారులు గురువారం నాడు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో నిర్వహించిన అవుట్రీచ్ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వీర నారీల సమస్యలపై తాము జిల్లా సైనిక్ బోర్డు నుంచి ఆర్మీ రికార్డ్ ఆఫీసులకు పంపుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఇంకా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆర్మీ అధికారులను కోరారు. ఈ అంశంపై మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు ఆర్మీ అధికారులు మంచి చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నారని, గత సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో అవగాహన మరియు పరిష్కార సమావేశం నిర్వహించడం పట్ల జిల్లా సైనిక సంక్షేమ అధికారి అభినందించారు.

నార్పల కు చెందిన గాండ్ల లీలావతి భర్త వరికుంట్ల వెంకట సుబ్బయ్య గత డిసెంబర్ లో జమ్ము కాశ్మీర్ లోని మన దేశ సరిహద్దుల్లో సైనిక విధులు నిర్వహిస్తూ అమరులయ్యారని, సదరు అమర జవాన్ కు సంబంధించి మద్రాస్ రెజిమెంట్ మరియు ఆర్. ఆర్. రెజిమెంట్ల నుండి క్యాజువాలిటీ క్లాసిఫికేషన్ రికార్డ్ లు ఇంకా జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయానికి పంపలేదని, ఈ అంశంపై ఇదివరకే మూడు లేఖలు వ్రాశామని, త్వరగా పంపాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప మరియు వీర జవాన్ వరికుంట్ల వెంకట సుబ్బయ్య భార్య వీర నారి గాండ్ల లీలావతి మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ రికార్డ్ ఆఫీసు అధికారులకు విజ్ఞప్తి చేయగా, సదరు అమర జవాన్ రికార్డులను ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కు పంపామని త్వరలో వస్తాయని మద్రాస్ రెజిమెంట్ రికార్డు అఫీసు నుండి వచ్చిన సుబేదార్ దొడ్ల రమేష్ , హవల్దార్ క్లర్క్ అనీష్ లు వివరించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ లో దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన గోరంట్ల కల్లి తండా అగ్నివీర్ మూడ్ మురళి నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున యాభై లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని, 5 ఎకరాల భూమి, 300 గజాల ఇంటి స్థలాన్ని మురళి నాయక్ తల్లితండ్రులకు ఇటీవల బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ అందజేశారని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులు దాదాపు 14 లక్షలతో మురళి నాయక్ సమాధిని నిర్మించారని, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంజూరు చేసిన రూ. 16 లక్షలతో మురళి నాయక్ సమాధి వరకు సిసి రోడ్డును కూడా నిర్మించారని తిమ్మప్ప తెలిపారు. అలాగే, మాజీ సైనికుల భూముల సమస్యల పరిష్కారం కోసం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లు చాలా సానుకూలంగా స్పందించి ఎప్పటికపుడు సమస్యలను పరిష్కరిస్తున్నారని, పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో స్పర్శ్ ఉచిత కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేశామని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప కోరారు. అదేవిధంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు మాజీ సైనికులు, వీర నారీల కోసం ఇటీవల నూతనంగా ప్రారంభించిన వీర నారీ పరివార్ సహాయతా యోజన పథకం కింద స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురము జిల్లా మాజీ సైనికులు, వీర్ నారీలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో ఆగస్టు 15 న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ ఈ. భీమరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ మరియు సివిల్ జడ్జి శ్రీ ఎన్. రాజశేఖర్ లు ప్రారంభించారని, ప్రతి వర్కింగ్ శనివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో లీగల్ సర్వీసెస్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సేవలను అడ్వకేట్ శశికళ, పేరా లీగల్ శంకర్ ద్వారా అందిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప కోరారు. అనంతరం, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ నాథ్ లాల్, మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు నుండి వచ్చిన ఆర్మీ అధికారులు సుబేదార్ దొడ్ల రమేష్, హవల్దార్ క్లర్క్ అనీష్, హవల్దార్ ప్రతాప్ రెడ్డి లు మద్రాస్ రెజిమెంట్ కు సంబంధించి వచ్చిన 13 మంది మాజీ సైనికులు, 7 మంది వీర నారీలకు సంబంధించిన అర్జీలను తీసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించడం పట్ల మాజీ సైనికులు, వీర నారీలు హర్షం వ్యక్తంచేశారు.

## పింఛన్ తొలగించారంటూ లబ్ధిదారు ఆత్మహత్యాయత్నం..

కదిరి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అనర్హులు పింఛన్లు పొందుతున్నారని, రీ వెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పింఛన్లను తొలగింప చేస్తోంది. అయితే గ్రామాల్లో నాయకుల ఒత్తిడి కారణంగా అధికారులు అర్హులైన వారి పింఛన్లు తొలగిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. తనకు వికలాంగత్వం ఉన్న కూడా అధికారులు, పంచాయతీలోని కొందరు నాయకులు కలిసి తన పించన్ తొలగింప చేశారని, పించనే తనకు ఆధారమని, ఇక తనకు పింఛన్ రాదంటూ ఓ లబ్ధిదారు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం గాండ్ల పెంట మండలంలో చోటు చేసుకోంది. వివరాల్లోకి వెళ్తే ... గాండ్లపెంట మండలం గొడ్డువెలగల పంచాయతీ పల్లెవాండ్లపల్లి గ్రామానికి చెందిన బి. నాగార్జున వికలాం గత్వం పొందుతున్నాడు. నాగార్జున కాళ్లకు పెద్ద పెద్ద దుద్దుర్లు (అరికాళ్ళ పగుళ్లు, గడ్డలు) ఉన్నాయి. దీనితో నాగార్జున సక్రమంగా నడవలేని స్థితి. ఇలా ఉన్న ఆయనకు వికలాంగత్వం వస్తోం ది. అయితే ఇటీవల ప్రభుత్వం వికలాంగుల పింఛన్ పొందుతున్న వారిలో అనర్హుల ఏరివేత దిశగా చర్యలు చేపట్టింది. మండల, సచివాలయ అధికారులు గ్రామాలలో రీ వెరిఫికేషన్ చేపట్టారు. గొడ్డు వెలగల పంచాయతీ లోని కొందరు నాయకులు అధికారుల ద్వారా తనకు పింఛన్ రాకుండా తన పేరు జాబితా నుండి తొలగింపచేశారని ఆయన తెలిపారు. పింఛన్ జాబితా



నుండి తన పేరును తొలగించిన విషయాన్ని ఎంపీడీవో, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయో జనం లేకపోయిందని ఆయన తెలిపారు. ఇక తనకు పింఛన్ రాదని, తాను అధి కారుల చుట్టు తిరగ లేనని.. గురువారం ఉదయం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమ నించిన భార్య, పిల్లలు, బంధువులు చికిత్సల నిమిత్తం నాగార్జునను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నాగార్జున కదిరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నాగార్జునకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతా నంగా ఉన్నారు. ఉన్న తాధికారులు స్పందించి తన భర్తకు పింఛన్ మంజూరు చేయాలని భార్య వేడుకోవడం జరిగింది. పింఛన్ తోనే తమ కుటుంబం నడుస్తుందని, అన్ని అర్హతలు ఉన్న తన భర్త పింఛన్ ను తొలగించారని, కలెక్టర్ విచారించి మాకు న్యాయం చేయా లని బాధితుడి భార్య, పిల్లలు కోరారు.



## ఎస్వీ కళాశాలలో ఘనంగా ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక యస్వీ డిగ్రీ , పీజీ కళాశాలలో కామర్స్ , మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవంను కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రజామాచ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు ఎ . నవీన్ చంద్ర హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అతను తన జీవితానుభవాలను పంచుకుంటూ, ఒక వ్యాపారవేత్తగా ఎదగాలంటే అవసరమైన సాహసం, కొత్త ఆలోచనలు, మార్కెట్ విశ్లేషణ, మరియు సామాజిక బాధ్యతలపై వివరణాత్మకంగా మాట్లాడారు. వ్యాపారం ప్రారంభించాలన్న సంకల్పం ఉన్న యువత విద్యార్థులకు స్టార్టప్ ప్రయాణం, ఆర్థిక సవాళ్లు, మరియు కస్టమర్ ఫోకస్ వంటి అంశాలను ప్రాముఖ్యతతో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్‌వివి. ప్రసాద్ ప్రసంగిస్తూ పరిశ్రమలో ఎదగాలంటే ఆత్మవిశ్వాసం, సాహసం, మరియు పరిశ్రమతత్వం ఎంత అవసరమో వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ . శ్రీనాథ్ , కామర్స్ , మేనేజ్‌మెంట్ విభాగాధిపతి శ్రీమతి టీ. నాగలక్ష్మి,అధ్యాపక అధ్యాపకేతర బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో పుట్లూరు మండల బిజేపి నాయకులు పలు సమస్యలను పరిష్కరించా లని కోరుతూ వినతిపత్రం అందించారు.నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాలు సరిగా రాకపోవడంతో కొంతమంది రైతన్నలు పంటలు సాగు చేశారని,మరి కొంతమంది రైతన్నలు పంటలు సాగు చేయలేక పోయారని తెలియజేశారు. రైతులందరికి ప్రభుత్వం నుంచి ఇన్ ఫుట్ సబ్సిడీ, ఇన్సూరెన్సు వచ్చేలా కృషి చేయాలని తెలియజేశారు. రైతులకు ఎరువులు, మందులు, విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోమడ రాము,ముప్పగౌని స్వరూప్, రామశేఖర్ రెడ్డి,బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టేంతవరకు పోరాటం ఆగదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరం నుండి తపోవనంకు వెళ్లే దారిలో గుంతల మాయమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని.... రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం, నడిపి వంకకు సైడ్ వాల్ నిర్మించేంతవరకు సిపిఎం పోరాటం ఆపదని ఆ పార్టీ నగర కార్యదర్శి వీ.రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నాలుగో రోజు సిపిఎం రిలే దీక్షలు కొనసాగాయి. అయితే ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో సిపిఎం నాయకులు, ప్రజలు రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై మూడు గంటల పాటు బయట నుంచి నిరసన తెలిపారు. రామిరెడ్డి మాట్లాడుతూ తపోవనంకు వెళ్లే దారిలో రోడ్డు, రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి చాలా ప్రమాదకరంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని... ఆందోళన చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే కానీ.... నగరపాలక సంస్థ పాలకవర్గం కానీ స్పందించి.. సమస్య పరిష్కారం ఇస్తామని హామీ ఇవ్వకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు విస్మరిస్తారా అని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు నిర్మాణానికి , బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే నగరపాలక సంస్థను ముట్టడిస్తామని, అప్పటికే స్పందించకపోతే ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద బైఠాయించి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు వలి, వెంకటనారాయణ రాజు, ఏరి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, నాయకులు గిరి, భీమేష్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి పండుగను ప్రతి కుటుంబం ఆస్వాదించాలి

**- కదిరిలో 7వ రోజు వినాయక చవితి శోభాయాత్ర (నిమజ్జనం)**

**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**- ఆర్డీవో ఎన్‌వీఎస్ శర్మ అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం**

కదిరి, మేజర్ న్యూస్ :కదిరిలో అత్యంత వైభ వంగా జరగనున్న వినాయక చవితి పర్వదినాన్ని ప్రతి కుటుంబం ఆస్వాదిం చాలని, ఆనందంతో జరుపుకోవాలని ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణ సమీపంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ అధ్యక్షతన వినాయక చవితి ఉత్సవ శాంతి కమిటీ సమావేశం నిర్వహించగా.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజర య్యారు. సమావేశం లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కదిరి పట్టణంలో వినా యక చవితి ఉత్స వాలు ప్రజలు ఘనంగా జరుపుకో వాలని, పట్టణ వాసు లు అలాగే అధి కారులకు సూచనలు పాటించాలని, వినా యక మండపాల ఏర్పాట్లు పోలీసుల సూచనలు పాటించా లని ఎమ్మెల్యే సూచిం చారు. పట్టణ ప్రజల ఆకాంక్ష మేరకు వారం రోజుల పాటు విగ్రహా ల కొలువు తీర్చి ఏడవ రోజు వినాయక నిమజ్జనం ఉంటుం దని ఎమ్మెల్యే తెలియ జేశారు. పండుగను ప్రతి కుటుంబంలోని అందరూ సంతోషంగా, ఆనందంగా నిర్వహిం చుకోవాలని, శోభా యాత్రను మహిళలు, పిల్లలు, పెద్దలు తనివి తీరా చూడాలని లక్ష్యంతో నాలుగు కోట్ల తో విద్యుత్ టవ ర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అధికారులు కూడా ఆ దిశగా వ్యవహరిస్తు న్నారని తెలిపారు. మనం పండుగను ఎంత వైభవంగా జరుపుకుంటామో అంత సంతృప్తిని స్తుందని, మన ఊరి సాంప్రదాయాలు, సంస్కృతి, నాగరికత ప్రతిబింబి స్తుందని తెలియజే శారు. ముస్లిం సోదరుల చేబుతున్నామని ఎలాంటి అనుమా నాలు అవసరం లేదని మీ ప్రేమను, మీ నమ్మకాన్ని నిలుపు కొంటామని ఆ దిశగానే మీరు కూడా ప్రేమాభి మానాలతో సహకరి స్తారని తెలిపారు. గతంలో టెక్నాలజీ ఉండేది కాదని, ప్రస్తుతం సీసీ కెమె రాలు టెక్నాలజీ సాయంతో చిన్న సమ స్య వచ్చినా వెంటనే పరిష్కారం దిశగా పోలీసులు అధికా రులు చర్యలు చేపడ తారన్నారు. కదిరి పట్టణం తోపాటు పరిధిలో ఉండే ప్రజలు సైతం తాము కూడా నిర్వహించే నిమజ్జన కార్యక్రమంలో పాల్గొం టామని చెబుతు న్నారని, ప్రజల విన్న పం మేరకు మండపా లకు పర్మిషన్ ఇచ్చే సమయంలోనే పోలీసులు మీరు ఎక్కడ నిమజ్జనం చేస్తారని తెలుసుకొని ఉత్సాహం ఉంటే కదిరిలో జరిగే నిమజ్జనం వేడుకలలో పాల్గొనేలా సైతం చూడాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా సదరం క్యాంపులు పేరిట అనర్హులకు వికలాంగత్వ ధ్రువీక రణ పత్రాలు ఇచ్చా రని, ప్రస్తుతం రి వెరిఫికేషన్ కార్యక్రమం కొనసాగుతుందని , అనర్హులకు నోటీసులు సైతం ఇచ్చారని, నోటీ సులు ఇచ్చిన వారికి ఎంపీడీవోలు వారి వద్దకు వెళ్లి రీ వెరిఫికేషన్ సదరం క్యాంపులకు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చాలని ఎంపీడీవోలకు ఎమ్మెల్యే ఆదేశిం చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు.

ఏ ఒక్కరికి ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన ముఖ్యమంత్రి కాని, ప్రభుత్వానికి కానీ లేదని, ముఖ్యంగా కదిరి నియోజకవ ర్గంలోని అర్హులందరికీ పింఛన్లు మంజూరు అవుతాయన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కాల నీల్లోని వారు తమకు స్మశాన వాటికలు స్థలాలు కేటాయించా లని ఎమ్మెల్యే తాసిల్దా రులకు సూచించారు. కొన్నిచోట్ల స్థలాలు కేటాయించారు కానీ వారికి స్థలాలను ఇవ్వలేదని, అటు వంటి వాటిపై ఎస్సీ, ఎస్టీలకు కేటాయిం చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే నియోజకవర్గంలోని ముస్లింల కబరస్థాన్ లకు ప్రహరీ గోడ నిర్మాణాలు, ఇతర పనుల పైన సైతం చర్యలు చేపడు తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సమావే శంలో డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పట్టణ సిఐ డివీ నారాయణరెడ్డి, తహసిల్దార్ మురళీ కృష్ణ, జనసేన ఇంచార్జ భైరవ ప్రసాద్, ముస్లిం మత పెద్దలు సమీ వుల్లా మౌలానా, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగేంద్ర, టిడిపి నాయకులు కే ఎస్ బాహావుద్దీన్ తోపాటు అన్ని శాఖల అధికారులు, ముస్లింలు, మండ పాల నిర్వాహకులు తదితరులు పాల్గొ న్నారు.

# భూ సమస్య పరిష్కరించండి

**- తహసిల్దార్ కార్యాలయంలో రైతు పురుగుల మందుతో ఆత్మహత్యాయత్నం**

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేళ్ళ మద్ది గ్రామానికి చెందిన కుంకుమూరి గంగప్ప భూ సమస్య పరిష్కరించాలని గురువారం సాయం త్రం వేళలో స్థానిక తహసిల్దార్ కార్యా లయంలో పురుగుల మందు తీసుకొని భార్యభర్త ఇరువురు ఆత్మహత్యాయత్నం చేశారు. వారు తెలి పిన వివరాల మేరకు వేళ్ళ మద్ది గ్రామంలో సర్వేనెంబర్ 283 నందు భూమి కలదని అందులో ప్రభుత్వం ఇచ్చిన ఉపాధి హామీ పథకంలో మామిడి చెట్లను పెంపకం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ భూమి లో రహదారి ఏర్పాటు చేయాలని కొంతమం ది రైతులు పట్టు పట్టడంతో తనకున్న భూమిలో గతంలో ఏర్పాటు చేసిన జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోడ్డు మార్గం ఏర్పాటు చేసు కోవాలని సూచించిన వినకుండా భూమి మధ్యలోనే రోడ్ ఏర్పాటు చేయాలని కోరడంతో ఈ విష యాన్ని జిల్లా అధికా రులకు కూడా తెలియజేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు వివరిం చారు. తనకు దిక్కు లేని పరిస్థితుల్లో ఆత్మహత్యయత్నానికి పాల్పడడం జరిగిం దని వివరించారు. ఈ భూమి కోర్టులో సైతం నడుస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులకు ఈ విషయం తెలియజేసి నా ఇవేవీ పట్టించుకోకుండా తన భూమిలో నట్టి నడి మధ్యన రోడ్డు వేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలుసుకొని తహ సిల్దార్ కార్యాలయం లో కుటుంబ సభ్యు లతో కలిసి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు తెలిపారు ఈ విష యాన్ని పోలీసులకు స్థానిక అధికారులు తెలియజేయడంతో వారు హుటా హుటాన తహసిల్దార్ కార్యా లయం తరలివచ్చి బాధితులకు నచ్చజెప్పి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామని



వివరిం చడం జరిగిందని తెలిపారు. ఉన్నతాధి కారులు స్పందించి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై తహసిల్దార్ రంగనా యకులు వివరణ కోరగా... ప్రభుత్వ నిబంధనల మేరకు డి పట్టా మంజూరు చేయడం జరిగిందని అందుకు గ్రామస్తులు రోడ్డు నిర్మాణం కోసం కొంత స్థలాన్ని వదలా లని విన్నవించడంతో సంబంధించిన స్థలా నికి వెళ్లి పరిశీలించి రోడ్డు వేయడానికి అనుమతించాలని బాధిత రైతుకు తెలియజేసినట్లు తెలిపారు.అయితే బాధిత రైతు వాదన మరో విధంగా ఉంది. తాను రోడ్డు వేయ డానికి ఎటువంటి ఆటంకం చేయలేదని తన భూమి చివరన వేసుకోవాలని విన్న వించిన వినకుండా భూమి మధ్యలోనే రోడ్డు వేయాలని కోరడంతో అధికా రులు గ్రామస్తులు తనను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.

## పర్వతారోహణకు ఎంపికైన కేఎస్ఎన్ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థిని పార్వతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కె ఎస్ ఎన్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థిని పార్వతి బాయ్ పర్వతరోహణ క్యాంపు నకు ఎంపికైంది. విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సి సత్య లత ఎన్సిసి ఆఫీసర్ రాధా, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఈనెల 22వ తేదీ నుండి



సెప్టెంబర్ 5వ తేదీ వరకు అరుణాచల్ ప్రదేశ్ లో ఈ క్యాంప్ జరుగుతుందని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో నూతన దేవాలయం ప్రారంభం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మంగళమడక గ్రామంలో దాతలు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాల యంలో గురువారం శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, సుబ్రహ్మణ్యే శ్వర స్వామి విగ్ర ప్రతిష్ట, దేవాలయ ప్రారంభోత్స వాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా తెల్లవారుజాము నుండి ప్రాణ ప్రతిష్ట, యంత్రస్థాపన, మహా నీరాజనం, పూర్ణా హుతి, తీర్థ ప్రసాదాల వితరణ, అన్న సంతర్పణ, భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక భజనలు, పూజలు హెూమా లు, నిర్వహించారు. స్థానికులతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వేలాది భక్తులు తరలివచ్చి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ గణేశా హరిహర దేవాలయ పూజారి రఘునాథ శాస్త్ర ఆధ్వర్యంలో దేవాలయ ప్రారం భోత్సవం, విగ్రహ ప్రతిష్ట, హెూమాలు క్రతువులు నిర్వహించారు.

## తాండా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు




శింగనమల,మేజర్ న్యూస్ :భారతదేశ వ్యాప్తంగా వున్న గ్రామాల అభివృద్ధితో పాటు తాండా పంచాయితీల అభివృద్ధి కోసం కేంద్రం ప్రభుత్వం, బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి తెలియజేశారు. శింగనమల మండలంలోని నాగులగుడ్డం తాండా గ్రామంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఓబిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తాండా గ్రామాలను ప్రత్యేక పంచాయితీలుగా విభజించి వాటి అభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబులేష్ యాదవ్, మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,గుజ్జల యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి మృతి

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాగోనపల్లి గ్రామానికి చెందిన గొల్ల ఉడికి కిష్టప్ప వయస్సు 59 సంవత్సరాలు తండ్రి పేరు ఉడికి జడియ ప్ప, అను వ్యక్తి ఎప్పటినుంచో దాదాపుగా 15 సంవత్సరాల నుండి వెన్నెముక నొప్పితో బాధపడుతూ ఉండేవాడు, కర్ణాటక రాష్ట్రం పావగడ, తుముకూరు, చిత్రదుర్గ, దావణగెర, చెళాకెరలో డాక్టర్ల వద్ద చికిత్స చేయించానని ఏమాత్రం నయం కాలేదని, జీవితంపై విరక్తి చెంది పొలము ప్రక్కన కుబేరప్ప పొలంలో ఉన్న తుగ్గలి చెట్టు కొమ్మకు ఉరి వేసుకుని చనిపోయినాడు అని తన భార్య అయిన సన్నిరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమరాపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రామాంజనేయులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడిని తీవ్రంగా ఖండించిన ఆర్య వైశ్యులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి ఆర్యవైశ్య మణి మకుటం రేఖ గుప్తా పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ, కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్. ఇలాంటి ఘటన జరగడం ఘోర అవమానకరం.ఒక ఆడపడుచు ఢిల్లీ పీఠంపై అధికారాన్ని చేజిక్కించుకోవడాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేయించడం సమంజసం కాదు, ఈ దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే తగు చర్యలను తీసుకోవాలని ఆర్యవైశ్యుల తరపున తెలియజేయు చున్నాము, ఈ మధ్యకాలంలో ఆర్యవైశ్యులు అంటే చులకన భావం ఏర్పడుతోంది. అఖండ భారతదేశమును బ్రిటిష్ వారు కర్కసంగా అమానుషంగా పరిపాలిస్తుంటే, జగజ్జననివాసవి మాత చూపించిన బాటలో, జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతియుత మార్గంలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత ర్యాలీలు నిర్వహించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము.

## సొసైటీ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారంనకు హాజరైన ఎమ్మెల్యే

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గా తరిగోపుల అనిల్ కుమార్, డైరెక్టర్లుగా సుబ్బారాయుడు,రామన్న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, హిందూపురం ఎంపీ పార్థసారథి,ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, డి.సి.యం.యస్.చైర్మన్ వెంకటేశ్వర్లు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సింగల్ విండో కార్యాలయానికి నూతనంగా ఏర్పాటు చేయనున్న భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ సింగల్ విండో సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనిల్ కుమార్,డైరెక్టర్లు సుబ్బారాయుడు,రామన్న లకు శు భాకాంక్షలు తెలిపారు. మండలంలోని రైతులకు అండగా నిలిచి, రుణాలను అందించుటలో వివక్ష చూపకుండా అందరికి సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో అందించే అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు రైతులకు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం రైతులు,ప్రజల నుంచి పలు సమస్యలపై నేరుగా అర్జీలను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



## జై దివ్యాంగ్ నినాదాలతో దద్దరిల్లిన అనంతపురం కలెక్టరేట్

అనంతపురం, మేజర్ న్యూస్ : రీ వెరిఫికేషన్ మాటున తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను యథావిధిగా కొనసాగించాలని అనంతపురం కలెక్టరేట్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మరియు జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి బీసీ సంఘాల అధ్యక్షుడు నాగరాజు ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల జేఏసీ నాయకుడు సాకే హరి పాల్గొనడం జరిగింది. పెద్ద ఎత్తున దివ్యాంగులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయడం జరిగింది. ఈ విజయవంతంలో ముఖ్యపాత్ర పోషించిన మీడియా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మీదేవి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు లింగమూర్తి వికలాంగుల సహాయకుడు సుధాకర్ తో పాటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్, జిల్లా కార్యదర్శి రాజేష్ కళ్యాణ్ దుర్గం పట్టణ అధ్యక్షుడు ఉద్దీప్ సింహ, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన మాస్టర్ మైండ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన కళాశాల కరస్పాండెంట్ బసవయ్య

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బసవయ్య, ప్రిన్సిపల్ మల్లికార్జున లు గురువారం పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ తిరుపతి లో జరిగిన అన్ని రాయలసీమ జిల్లాల అథ్లెటిక్ పోటీల్లో కబడ్డీ పోటీల్లో అనంతపురం జిల్లా కబడ్డీ జట్టు మొదటి స్థానం లో నిలిచి ఆగష్టు 24 , 25 తేదీలలో విజయవాడ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందన్నారు . రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులలో అనంతపురం లోని " శ్రీ సాయి మాస్టర్ మైండ్స్ " డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం బీ.ఎస్సీ చదువుతున్న శ్రీనాథ్ , చివరి సంవత్సరం బీ.కామ్ చదువుతున్న వేణుగోపాల్ రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టు కు కావడం కళాశాలకే గర్వకారణం అని కొనియాడారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు ఆయన సూచించారు.



## జ్ఞాన విజ్ఞాన మేళాలో ప్రతిభ చాటిన విద్యారణ్య పాఠశాల విద్యార్థులు

హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సరస్వతి విద్యాపీఠం నందు నిర్వహించు జ్ఞాన విజ్ఞానమేళ కార్యక్రమం లో భాగంగా 2025 - 26 విద్యా సంవత్సరం సమితి స్థాయి జ్ఞాన విజ్ఞానమేళ ప్రొద్దుటూరు కేంద్రంగా ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ జ్ఞాన విజ్ఞానమేళ లో హిందూపురం శ్రీ విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బాలవర్గ సైన్స్ అంశంలో ప్రథమ స్థానం కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నితిన్ గౌడ్, భువనేశ్వర్,మహా స్వరూప్ రెడ్డి లను పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు జయ ప్రకాష్ ,రత్నయ్య ,కరే రమేష్, దేవాంగం శంకరప్ప , ప్రధాన చార్యులు ఆనంద్ కుమార్, అధ్యాపక బృందం విజేతలకు అభినందనలు తెలియజేశారు.




## ఎంపీడీవోకు కృతజ్ఞతలు తెలిపిన కొడిమి గ్రామస్తులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: చిన్నపాటి వర్షాలకి విధులన్నీ జలమయమై.. ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బం దులు పడుతుంటే.. వెంటనే సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మంజూరు చేయించిన అనంతపురం ఎంపీడీవో దివాకర్ కు కొడిమి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కొడిమి గ్రామానికి చెందిన బండి నరేష్, ఈడిగ రవి, తలారి ఓబులేసు, నేసే నారాయణస్వామి, కూడేటి కదిరన్నలు గురువారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో పి దివాకర్ బాబును ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ... శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. మా గ్రామానికి రోడ్డు సమస్య పరిష్కారంలో ఎంపీడీవో చొరవ అభినందనీయమని తెలిపారు.



# దివ్యాంగుల తొలిగించిన పింఛన్లు వెంటనే రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలి



కూడేరు మేజర్ న్యూస్:– కూడేరు మండల అభివృద్ధి కార్యాలయం లో గురువారం ఎంపీడీవో కుల్లాయి స్వామికి హరిత దివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ వినతి పత్రం అందజేశాడు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జల్లాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుటి నుండి అనేక కారణాలతో దివ్యాంగుల పింఛన్లు ఆపేసింది 2011లో ప్రభుత్వం సదరం లో 74శాతం వైకల్యం ఉన్న వారిని గుర్తించి సర్టిఫికేట్ మంజూరు చేసింది అప్పటి నుండి దివ్యాంగులు పింఛన్లు అందుకుంటున్నారు కూటమి ప్రభుత్వం తక్కువ శాతం వైకల్యం ఉందని తొలిగించడం దివ్యాంగులన్న కనికరం కూడా లేకుండా తొలగించడం దుర్మార్గం అని దివ్యాంగులు నడవలేని, మాట్లాడలేని, పూర్తి మంచానికి పరిమితమైన వాళ్ళు ఉన్నారని అలాంటి వారిపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందని అర్హత ఉన్నా పింఛన్లు తొలగింపు నోటీసులు అందించింది అంతే కాకుండా అడిగితే అనంతపురం వెళ్ళి వైద్యులతో ఆమోద పత్రం తెచ్చుకోమని చెప్పుతున్నారు దివ్యాంగులకు పింఛన్లు ఎగ్గేట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అన్ని ఎన్ టి ఆర్ ఉన్న ప్పుటి నుంచి ఇప్పటి వరకు వస్తున్నా పింఛన్లు కూటమి ప్రభుత్వం ఆపేడం అన్యాయమని వెంటనే తొలగించిన పింఛన్లు రెన్యూవల్ చేయాలని కృష్ణ జిల్లా మొవ్వ మండలం పెదపూడి సచివాలయం పరిధిలో దివ్యాంగురాలు లక్ష్మి పింఛన్లు తొలగించారని గుండె ఫోటు చనిపోయిందని పింఛన్లు ఆపేతే ఎంత మంది దివ్యాంగులు చనిపోతారో దివ్యాంగుల మరణాలకు కూటమి ప్రభుత్వామే కారణమతుందని వెంటనే రెగ్యులర్ చేసి పింఛన్లు అందిఃచాలని ఆయన కోరారు.

# అనంతపురంలో అగ్ని ప్రమాదం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : బళ్లారి బైపాస్ ఆటోమొబైల్ షాప్ లో షార్ట్ సర్క్యూట్తో ఒక్కసారి ఎగిసి పడిన మంటలు.సుమారు పది లక్షల రూపాయలు ఆటోమొబైల్ సంబంధించిన సామాగ్రి మంటల్లో ఖాళీ బూడిద అనంతపురం నగర శివారులోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఆటోమొబైల్ షాపులో షార్ట్ సర్క్యూట్, కారణంగా అందులో ఉన్న సామాన్లన్నీ కాలి బూడిదయ్యాయి పక్కనున్న మూడు షాపులకు మంటలేగిసిపడుతూ ఉండడంతో స్థానికులు చూసి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది, మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు పూర్తిస్థాయిలో నష్టం అంచనా వేస్తున్నారు ఇప్పటివరకు 10 లక్షలు మేర అందులో ఉన్న సామాన్లు దగ్ధమైనట్టు సమాచారం.ఆటోమొబైల్ షాప్ పక్కనే పెట్రోల్ పంపు ఉండడంతో అక్కడికి మంటలు వ్యాపిస్తాయేమో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏను పునరుద్ధరించాలి



తాడిపత్రి, మేజర్ న్యూస్: పేదలకు అనేక సేవలు అందిస్తున్న ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏను రెన్యువల్ చేయాలని చుక్కలూరు, సజ్జలదిన్నె, గంగాదేవిపల్లి, ఆలూరు గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని అశోక్ పిల్లర్ సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు గురువారం ర్యాలీ చేపట్టారు. అనంతరం తాసిల్దార్ సోమశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి యొక్క ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్సు పునరుద్ధరణను నిలిపి వేసిందని, విదేశీ విరాళాలను స్వీకరించే సంస్థ సామర్థ్యాన్ని నియంత్రిస్తుందని తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా పేద ప్రజలకు అందిస్తున్న ఆర్డిటి యొక్క మానవతా సేవలు కు అంతరాయం కలిగిస్తున్నారని వివరించారు. మానవతావాద , ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, ఆర్డిటి అమూల్యమైన సేవలను కొనసాగించడం కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్డిటి యొక్క ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ ను పునరుద్ధరించాలని మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగి శంకర్, ఆదినారాయణ, సుధీర్, తలారి శంకర్, సజ్జలదిన్నె ఆనంద్, పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ మండల యూత్ అధ్యక్షుడికి సన్మానం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని హెుస గుడ్డం గ్రామంలో గురువారం డీలర్ బసవ పిలుపుమేరకు మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు హెచ్ కె హనుమంత్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డిని డీలర్ వారి కుటుంబ సభ్యులు ఘనంగా పూలమాలలతో శాలువాతో సన్మానించారు... కార్యక్రమంలో బసవ, కృష్ణ, వన్నూరు స్వామి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏ ఆవిర్భావ దినోత్సవంపై ఉపకులపతి సమావేశం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో గురువారం యూనివర్సిటి ఆవిర్భావ దినోత్సవం గురించి ఉపకులపతి ఆద్వర్యంలో డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, హెచ్ ఓ డి లు, కోఆర్డినేటర్లు, భోధన, భోధనేతర సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తో పాటు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్ దేవన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఘడించిన ఖ్యాతిని గురించి గుర్తు చేసుకొని ముందు ఎదుర్కొనే సవాళ్ళకు ఉపకులపతి మార్గనిర్దేశం చేశారు. జేఎన్టీయూఏ అభివృద్ధి లో పాలు పంచుకున్న పూర్వ విశ్వవిద్యాలయ ఉపకులపతులను గుర్తు చేసుకొని వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయానికి సేవలు చేసి పరమావధించిన ఉపకులతులకు రెండు నిముషాలు గౌరవ సంతాపాన్ని తెలియజేశారు. అందులో భాగంగా యూనివర్సిటీ అంచలంచలుగా ఎదిగిన విధానాన్ని వివరిస్తూ రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి యూనివర్సిటీ అభివృద్ధిలో అందరు పాలుపంచుకోవాలని విద్యార్థుల భాగస్వామ్యాన్ని ఆకాంక్షిస్తూ మాట్లాడారు. అదేవిధంగా యూనివర్సిటీ భాగా అబివృద్ధి కి భోధన, భోధనేతర సిబ్బంది తోడ్పాటు చాలా ముఖ్యమని వివరించారు.

అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సేవలను కొనియాడుతూ.. అధ్యాపకులు మరియు భోధన్ సిబ్బంది కి యూనివర్సిటీ అండ దండలు ఎల్లప్పుడూ అందిస్తుందని అందుకు మీరు విశ్వవిద్యాలయం అబివ్రుద్దిలో పాలు పంచుకొని విద్యార్థులు పురోగాబివృద్ధికి మరియు సాంకేతిక రంగంలో మరింత ముందుకు పోయి విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంపొందించాలని ఆకాంక్షించారు. అందరి సహకారంతో యూనివర్సిటీ ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చుని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం యూనివర్సిటీ చేపట్టిన అబివృద్ధి కార్యక్రమాలు, భోధన, భోధనేతర, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారి ఉజ్వల భవిష్యత్ కు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు, ఆచార్య పి.ఆర్. భాను మూర్తి, డి ఈ ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య పి. సుజాత, ఆచార్య ప్రశాంతి, ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఎ.పి. శివ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, అనంతపురం వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, కళాశాల హెచ్ ఓ డి లు ఆచార్య భువన విజయ, డాక్టర్ ఎం రామ శేఖర రెడ్డి, జే. శ్రీనివాసులు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కళ్యాణ్ కుమార్, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ కళ్యాణి రాధా, డాక్టర్ కే.ఎఫ్. భారతి, డాక్టర్ జి. మమత, డాక్టర్ అజిత, ఆచార్య దిలీప్ కుమార్, డాక్టర్ అరుణ మస్తాని, డాక్టర్ జరీన, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శారద, ఏ ఆర్ నాగ భూషణ, లింగప్ప, నూర్ మహమ్మద్, శివ శంకర్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, అబ్బాస్ అలీ పాల్గొన్నారు.

## “డ్రగ్స్ వద్దు బ్రో” అనే ప్రధాన నినాదంతో

# గంజాయి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఐ.జి.పి ఆ.కే రవికృష్ణ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు అధికారి పర్యవేక్షణలో అనంతపురం పట్టణంలోని ఆలమూరు రోడ్‌లో గల శ్రీ లక్ష్మీ నరసింహ జూనియర్ కళాశాలలో “డ్రగ్స్ వద్దు బ్రో” అనే ప్రధాన నినాదంతో గంజాయి మరియు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఈగల్ సెల్ అనంతపురం ఇన్‌ఛార్జి బి.హనుమంతు గారు (సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్) విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను వివరించి, ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం గంజాయి/డ్రగ్స్ వాడకం, రవాణా, విక్రయం పై కనీసం 6 నెలల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు మరియు లక్షల రూపాయల జరిమానాలు విధించబడతాయి అని స్పష్టం చేశారు. అలాగే మత్తు పదార్థాలపై ఎటువంటి సమాచారం ఉన్నా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కి లేదా పోలీసు అత్యవసర నంబర్లు 100, 112 కి వెంటనే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని డ్రగ్స్ మరియు గంజాయి వంటి కీడు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# బ్రాహ్మణపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ చేపట్టిన రూరల్ పోలీసులు

తాడిపత్రి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రూరల్ పోలీసులు గురువారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్ఐ ధరణిబాబు తమ సిబ్బందితో కలిసి . ట్రబుల్ మేకర్లు, రౌడీ షీటర్ల ఇళ్లతో పాటు గడ్డివాముల పరిసరాలను తనిఖీ చేశారు.జరగబోయే గణేష్ చతుర్థి పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక ఉత్సవ సమితి



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను సిఐ జగదీష్ పిలిపించి మండపాలు ఏర్పాటు చేసుకోవడం అదేవిధంగా విగ్రహాలను ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు అందుకు సంబంధించిన నియమ నిబంధనను జగదీష్ సిఐ వారికి వివరించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తగా పండుగలు నిర్వహించుకోవాలని ఏ సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వారికి విజ్ఞప్తి చేశారు

## సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా వృద్ధాశ్రమానికి వస్తువులు వితరణ



అనంతపురం, మేజర్ న్యూస్ :లిమనిషి జీవితంలో వృద్ధాప్యం అనేది ఒక భాగం అని ఆ వృద్ధాప్యాన్ని ఆనందంగా గడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ అన్నారు. ఈనాడు లిసీనియర్ సిటిజన్స్ డేలి సందర్భంగా గుట్కూరులోని శాంతి నిలయం భేరేఖ ఆశ్రమానికి వృద్ధులు కింద కూర్చొని భోం చేయడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని సాయి ట్రస్ట్ దృష్టికి తీసుకురాగా లివృద్ధుల కొరకు ఒక డైనింగ్ టేబుల్ ను కుర్చీలను అందించారు. అదేవిధంగా వారికి ఒక నెలకు కావలసిన వస్తువులను డైపర్లను అందజేశారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఏ వ్యక్తికి వృద్ధాప్యం శాపం కాకూడదని మిగిలిన శేష జీవితాన్ని ఆనందంగా ఆధ్యాత్మిక మార్గంలో ప్రశాంతంగా ఉండే విధంగా తీసుకోవాలని కుటుంబ పరిస్థితులతో ఎంతోమంది పిల్లలు వారి తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో చేర్పించి వారి బాధ్యతను విస్మరిస్తున్నారు అటువంటివారిని గురించి ఆలోచిస్తూ ఆందోళన చెందకుండా ఆధ్యాత్మిక మార్గంలో ప్రశాంత జీవితం గడపాలని ఆయన కోరారు. ఇటీవల మృతి చెందిన ఆధ్యాత్మికవేత్తలు మని భూషణ్ గారి జ్ఞాపకార్థం %ఖూూ% ఉన్న వారి కుమారుడు వేణు ఆర్థిక సాయంతో ఈ వస్తువులను అందజేశామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర ,విజయభాస్కర్ ,సుధాకర్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలి...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఆన్ లైన్ బెట్టింగ్ యాప్, ఇతర అసాంఘిక యాప్ లను నిషేధించా లని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జేఏసీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆన్ లైన్ లో క్రికెట్, లోపల బయట, రోలేట్, పేకాట, ఇతర గేమ్ లు ఉంటాయని, ఈ కంపెనీ సంస్థలైన బెట్ 365,దాఫాబేట్, బెటవే,స్కై, క్యాసునో,ఢిల్టిన్ రాయల్, మేఘపరి,1స్ బెట్ వంటి బెట్టింగ్ జరిపే సంస్థలు ఫస్ట్ 100 రూపాయలు వేస్తే 20 రేట్ల ప్రకారం 2,000 రూపాయలు వస్తుందని ఆఫర్లతో విద్యార్థి, యువకులను ఆకర్షించి తమ యాప్ లను ప్రమోట్ చేసుకుంటాయని తెలిపారు. విద్యార్థులు యువకులు బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి, ఈజీ డబ్బు సంపాదనకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకొని, చేసిన అప్పులను ఎలా కట్టాలో తెలియక ఏమీ అర్థం కాక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి బెట్టింగ్ యాప్ లను వెంటనే నిషేధించి విద్యార్థి యువకులు ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాలను కోరారు.. కార్యక్రమంలో పార్థు,రమణ,నాగ, ప్రేమానంద లు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలపై నమోదైన కేసు కొట్టివేత

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో పాటు మరో 19మంది టిడిపి నాయకులపై వైకాపా ప్రభుత్వంలో నమోదైన కేసును గురువారం అనంతపురం రెండో స్పెషల్ కోర్టు కొట్టివేసింది. సాక్షులతో పాటు ఇరుపక్షాల వాదోపవాదనలు విన్న కోర్టు ముద్దాయిలపై నమోదైన ఆరోపణలకు తగిన ఆదారాలులేని కారణంగా కేసు కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. 2021అక్టోబరు 20న ప్రభుత్వానికి వ్యతిరేఖంగా రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక నిరసనలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపిచ్చింది. అనంతపురం నగర సమీపంలోని 44వ నెంబరు జాతీయ రహదారిపై రవి పెట్రోల్ బంక్ వద్ద 30వ పోలీసు యాక్ట్ ఉల్లంఘిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున నినాదాలు చేస్తూ పాత టైర్స్ కాల్చి నిరసన తెలిపారని అనంతపురం 4వ పట్టణ పోలీసులు అప్పట్లో కేసునమోదు చేశారు. అందులో అప్పట్లో టిడిపి పార్లమెంటు అధ్యక్షుడిగా ఉన్న కాలవ శ్రీనివాసులుతో పాటు ఆపార్టీ నాయకులు శ్రీధర్ చౌదరి, తలారి ఆదినారాయణ, లోకేష్ యాదవ్, మణీ రవి, కనుమ చౌదయ్య, గోపాల్ గౌడ్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. దీంతో వారు కోర్టు విచారణకు హాజరవుతూ వచ్చారు. విచారణలో ముద్దాయిలపై తగిన సాక్ష్యాధారాలు పోలీసులు చూపకపోవడంతో గురువారం కేసు కొట్టివేస్తూ జడ్జి తీర్పు వెలువరించారు.



## పిల్లల సీట్ల కోసం తల్లితండ్రులు పడిగాపులు

### - ఆగష్టు పూర్తి కావాస్తున్నా డిసివో కార్యాలయంకు తరలివస్తున్న ప్రజలు

### - సీట్లు వస్తాయో.. రావోనని సరైన సమాచారం లేక ఆవేదన



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఆగష్టు నెల పూర్తి కావాస్తున్నా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల కోసం విద్యార్థుల తల్లితండ్రులు తిప్పలు తప్పడం లేదు. మూడు నెలలు నుంచి నేటికి ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామీణ ప్రాంతాల నుంచి పేద విద్యార్థుల తల్లితండ్రులు అనంతపురము నగరంలోని ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ (డిసివో) కార్యాలయానికి సీట్ల కోసం రోజూ పదుల సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే గత నాలుగైదు రోజులుగా డిసివో కె.జయలక్ష్మి ఎక్కువగా క్యాంపులకు వెళు తుండటం.... కార్యాల యంలో అందుబాటులో లేకపోవడంతో.. విద్యార్థుల తల్లితండ్రులు రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వరకూ అక్కడే డిసివో కోసం పడిగాపులు కాస్తున్నారు. కనీసం డిసివో మేడం వస్తే... మా పిల్లలకు గురుకుల పాఠశాలలో ఎక్కడైనా సీటు ఇప్పించుకుని చదివించుంకుదామని ఎదురుచూస్తు వెళ్లిపోతున్నారు. అయితే అందరూ కూడా మెరిట్ కంటే తక్కువ మార్కులు, క్యాస్ట్ ర్యాంకులు వచ్చిన విద్యార్థుల తల్లితండ్రులే సీట్ల కోసం ఎక్కువగా కార్యాలయంకు వస్తున్నారు.

**అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీ ఇలా**

అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఐదవ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలల్లో ఇప్పటి వరకు మెరిట్, కౌన్సిలింగ్ ఆధారంగా సీట్లు భర్తీ చేశారు. ఇటివల రొళ్ల గురుకుల పాఠశాలకు అదనపు సీట్లు మంజూరు కావడంతో 5,6,7,8,9 తరగతులల్లో రొస్టర్, బ్రాగ్ సెట్ మెరిట్ ఆధారంగాను సీట్లును భర్తీ చేశారు. ఈ సీట్ల భర్తీ అనంతరం ప్రస్తుతం ఉమ్మడి అనంతపురము జిల్లాలో 16 గురుకుల పాఠశాలల్లో ఖాళీ సీట్లు ఏమైనా ఉన్నాయా.... లేక అదనపు సీట్లకు అనుమతులు వస్తాయా లేదో సరైన సమాచారం లేదు. అయితే ఇంటర్మీడియెట్ కళాశాలల్లో ప్రవేశాలకు సీట్లు ఎక్కువ డిమాండ్ లేకపోయినా... 5,6,7 తరగతుల్లో ప్రవేశాలకు విపరీతంగా ధరఖాస్తులు వస్తున్నాయి. చివరకు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సిఫార్సుల లేఖలు తీసుకుని డిసివో కార్యాలయంకు వచ్చి అందచేస్తూ... మా పిల్లలకు సీట్లు ఇవ్వాలని అర్జీలు అందచేస్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వేల సంఖ్యలో సీట్ల కోసం ఆర్జీలు వచ్చాయి. అయితే ఆర్జీల సమయంలో మీ పిల్లలకు సీట్లు కేటాయిస్తే... మీకు ఫోన్లు చేస్తామని అధికారులు చెప్పడటంతో అనేక మంది విద్యార్థులు తల్లితండ్రులు ఎంతో ఆశతో డిసివో కార్యాలయం చుట్టు పదేపదే తిరుగుతున్నారు. కానీ సీట్లు మాత్రం దక్కడం లేదు. రోజూ కార్యాలయం చుట్టు విద్యార్థుల తల్లితండ్రులను తిప్పించకుండా ..సీట్లు వస్తాయో... రావోనన్న సరైన సమాచారాన్ని.. విద్యార్థుల తల్లితండ్రులకు డిసివో కార్యాలయం ద్వారా అందించాల్సిన బాధ్యత ఉంది. అప్పుడే విద్యార్థుల తల్లితండ్రులు కూడా వ్యయా ప్రయాసాలకు ఓర్చి వందల రూపాయిలు ఖర్చు పెట్టుకుని డిసివో కార్యాలయానికి వచ్చే అవకాశం ఉండదు. ఇప్పటికైనా డిసివో ఆ విధంగా స్పందిస్తారో లేదో వేచి చూడాలి.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ




ముదిగుబ్బ, మేజర్ న్యూస్:అరకొర వేతనాలు సౌకర్యాలు, పని భారంతో విధులు నిర్వహిస్తున్న అంగ న్వాడీ సిబ్బంది న్యాయమైన డిమాం డ్లను తక్షణమే పరిష్కరించాలని, అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో గురు వారం అంగన్వాడీ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఆందోళన చేపడుతున్న ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, గ్రాడ్యుటీ అమలు, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తించేలా చేయాలంటూ, విధి నిర్వ హణ నిమిత్తం ప్రభుత్వం నాణ్యమైన మొబైల్ ఫోన్లో అందిం చాలని, యాప్‌ల పని భారం తగ్గించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో అంగన్వాడీల సంక్షేమానికి, గ్రాట్యూటీ చెల్లిం పు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కల్పిస్తామంటూ కూటమి నాయకులు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారు స్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేటికీ 1000కి పైగా మినీ కేంద్రాలు కొనసాగుతున్నాయని, వాటిని తక్షణమే మెయిన్ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సీఐటీయూ మండల కార్యదర్శి బండల వెంకటేష్, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబ్జాన్, అల్లా బకాష్, ముత్తు, వెంగమణి, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి రజియా, ఇందుమతి, పుష్ప వతి, మౌనిక భాయి, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే. రాజారెడ్డి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గురువారం అనంతపురము టవర్ క్లాక్ వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఏన్డీఏ కూటమి ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిందని, దీన్ని స్వాగతిస్తున్నాము కానీ ఈ పథకం వలన ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు,వాహన మిత్ర పథకంలో 15 వేలు ఇస్తున్నామని ఇంత వరకూ అమలు చేయలేదన్నారు. జిఓ నెం 21,31 లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు,ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులు ఆటో కార్మికులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, అనంతపురము ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్, జిల్లా ఆఫీస్ రమేష్,నాగరాజు,హస్మాత్ బీ,సురేష్,నరేంద్ర,రఘు,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మడకశిరలో మద్యం బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

### – ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్



మడకశిర, మేజర్ న్యూస్: మడకశిర మున్సిపాలిటీకి సంబంధించి ఒక మద్యం ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ తెలిపారు. బార్ కాల పరిమితి మూడేళ్లపాటు ఉంటుందని సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 2028 అక్టోబర్ 31వ తేదీ వరకు గడు ఉంటుందన్నారు. 35 లక్షల లైసెన్స్ ఫీజు 6 విడతలగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక్కొక్క అప్లికేషన్ కు 5 లక్షల రూపాయలు రుసుముతో పాటు ప్రాసెసింగ్ ఫీజు పదివేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కనీసం నాలుగు అప్లికేషన్లు రావాలన్నారు. అప్లికేషన్ దాతలు చివరి తేదీ ఈ నెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీ పుట్టపర్తి ప్రొవిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో డ్రా తీయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్లో గాని ఆఫ్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అప్లికేషన్లను పుట్టపర్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో అభ్యర్థులు అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు మడకశిర ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ ను సంపాదించాలన్నారు. బార్ పని వేళలు ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 12 వరకు నిర్వహించుకోవచ్చు అని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ తెలిపారు.

## తూముకు మరమ్మతులు



నల్లచెరువు మేజర్ న్యూస్ : గత పది రోజుల నుం డి కురుస్తున్న అకాల వర్షాల కారణంగా మండల పరిధిలోని పి. కొత్తపల్లి పంచాయతీకి చెందిన ఆవుల చెరువు రెండవ తూము వద్ద మట్టి కట్ట భాగము గండ్లు పడి నీరు వృధాగా పోతున్నది. గ్రామ ప్రజల ద్వారా విషయం తెలుసు కున్న ఇరిగేషన్ ఇంజ నీర్ ఆదెమ్మ వెంటనే స్పందించి తూము వద్దకు చేరుకొని గ్రామస్తుల సహకారం తో గండ్లను పూడ్చివేసి నీటి వృధాను అరిక ట్టారు. ఆమె మాట్లా డుతూ చెరువులను సంరక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని, చెరువుల నుండి అక్రమ మట్టి రవాణా జరిగితే తమకు సమా చారం ఇవ్వాలన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోండి

నల్లమాడ, మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాం తంగా నిర్వహించు కోవాలని నల్లమాడ పోలీస్ అధికారులు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో సమావేశం నిర్వహించి నిమజ్జనం ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశంలో వివరించారు. కుల మతాలకు అతీతంగా పండగలు నెరవేర్చు కోవాలని అవగాహన కార్యక్రమంలో వివరిం చారు. గ్రామాలలో వర్గ విభేదాలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. వర్గ కక్షలను ప్రోత్సహించినట్లయితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలం లో ప్రజలందరూ చెప్పిన సమయంలోనే పండగ వినాయక విగ్రహాలను ఊరేగింపు నిమజ్జన కార్యక్రమా లను నిర్వహించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పోలీసులు ఉన్నారు.

## వేతనాలు పెంచాలని అంగన్వాడీల వినతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తమకు వేతనాలు పెంచాలని, అలాగే మినీ అంగనవాడి సెంటర్లను, వాడి టీచర్లుగా మార్చిన వాటికి జీవో వెంటనే ఇవ్వాలని, ఎఫ్ ఆర్ఎస్ అన్ని ప్రభుత్వ సంక్షేమాలు అందజేయాలని అంగన్వాడీల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడి లకు కొత్త ఫోన్లను ఇవ్వా లని కోరారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి ప్రతినిధులు, మణి మాల, ఆశీర్వాదమ్మ, ఆదిలక్ష్మి, విమలమ్మ, కళావతి తో పాటు పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు ఆలపర్తి విద్యాసాగర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన ఏపీఎంసీఏ నాయకులు



అనంతపురం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గంలో నూతనంగా నిర్మించిన ఏపీఎన్జీవో భవనాన్ని ప్రారంభించడానికి కళ్యాణ్ దుర్గానికి విచ్చేసిన ఏపీఎన్జీవో అధ్యక్షుడు శ్రీ అలపర్తి విద్యాసాగర్ ని ఏపీ ఎంసీఏ నాయకులు కలసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా సమ్మె కాలంలో ప్రభుత్వం విడుదల చేస్తామన్న బకాయిలను ఇప్పటికీ విడుదల చేయని విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురావడంతో పాటు కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు హెల్త్ మినిస్టర్ తో ఏర్పాటు చేస్తామన్న మీటింగ్ హామీను ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ,ఆర్థికేతర సమస్యలను పరిష్కారం దిశగా ప్రభుత్వ అధికారులను సమాయత్తం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ఏపీఎన్జీవో నాయకులు శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# బురద గుంటలుగా తయారైన రహదారులు

### – రాక పోకలకు అంతరాయం



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలం కోడిపల్లి పంచాయతీ విభూది పల్లి గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షానికి నివాస ప్రాంతాలలో కొన్ని రహదారులు బురద గుంటలు గా తయారై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడినది గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా చిన్నపాటి వర్షం కురిసింది అంటే చాలు రోడ్లన్నీ బురద గుంతలు గా తయారయ్యి రాకపోకలకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంతాలలో అనువైన సిమెంట్ రోడ్లు నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పిస్తుంది. అయితే అందుకు భిన్నంగా కొన్ని నెలల క్రితం విభూది పల్లి గ్రామంలో అనువైన చోట విడనాడి నాయకులకు అనుకూలమైన ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేశారని గ్రామంలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాల ప్రాంతం నుండి పంట పొలాలకు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న నివాస ప్రాంతాలకు సరైన రహదారి లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే రహదారి అంతయు బురద గుంతలు గా తయారయ్యి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని నివాస ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గ్రామం నుండి స్మశాన వాటిక కి వెళ్లే రహదారి వర్షానికి చిత్తడి చిత్తడిగా మారడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరికొన్ని నివాస ప్రాంతాల మధ్యలో సిమెంట్ రోడ్లు లేకపోవడం తో ఆ ప్రాంతాలన్నీ వర్షపు నీటి తో చిత్తడి చిత్తడి గా మారాయి. విధి లేని పరిస్థితుల్లో బురద గుంత గా మారిన రహదారుల్లో రాకపోకలు సాగించే వారికి ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చెప్పవచ్చు. ప్రభుత్వాధికారులు స్పందించి విభూతి పల్లి గ్రామంలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి గ్రామస్తులకు సహకరించాలని కోరుతున్నారు.

# వికలాంగులకు న్యాయం చేయండి

### – వైయస్సార్ సిపి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి



మడకశిర, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా అర్హత ఉన్న పింఛన్లు తొలగించి వారిని రోడ్డున పడి వేయడం దారుణమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వికలాంగుల జీవనాధారమైన పింఛను ప్రభుత్వం తొలగిస్తూ ఉంటే అధికారులు నిద్రపోతున్నారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలను వికలాంగులను ఇబ్బంది పెట్టాలని ఇలాంటి దుస్థితి దేశంలో ఏ ప్రభుత్వంలోనూ ఎక్కడా చూడలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్ష ల పింఛన్లను తొలగించిన ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉంది అంటే అది ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు పాలన లోనే సాధ్యమన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే దుస్థితి వచ్చిందంటే ఈ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం సుపరిపాలన ఏ విధంగా పరిపాలిస్తున్నారనే దానికి ఇదొక నిదర్శనంగా పేర్కొనవచ్చునని అని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రజలను, పేదవాళ్లను, వికలాంగులను ఎంత ఇబ్బంది పెడుతున్నారో ఈరోజు మనం చూస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. సుపరిపాలన తొలి అడుగు అని ప్రజలను మోసం చేస్తున్నారని ఎక్కడ ఉంది సుపరిపాలన ఎక్కడ మీ మంచి ప్రభుత్వం వికలాంగులను ఇబ్బంది పెట్టడమా మీ సుపరిపాలన అంటూ ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే తీసివేసిన దివ్యాంగులు పింఛన్లు తిరిగి వారికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున వికలాంగులకు తోడుగా రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ దగ్గరకి ధర్నాలకు సైతం వెనకాడమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## గణేష్ ఉత్సవ సమితి సమావేశం

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి ఇ రమేష్ ఆధ్వర్యంలో కార్యాలయంలో హిందూపురం గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవలే పద్మభూషణ్ హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గుడ్డమ రంగనాథ స్వామి దేవాలయ కోనేటి సుందరీకరణ చేయాలని నిశ్చయించి దీనికి సంబంధించి కోటి యాభై లక్ష రూపాయలు నిధులను అహుడ ద్వారా విడుదల చేయించడం జరిగింది. ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా గుడ్డం రంగనాథ స్వామి దేవాలయ కోనేటి దగ్గర సుందరీకరణ భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు దీనికి సంబంధించిన ప్లాన్ ని సభ్యులకు వివరించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న కోనేటిని ఇంకా పెద్దగా నిర్మించి అలాగే దాదాపు 25 అడుగులు లోతు ఉండేటట్టు ఏర్పాటు చేస్తూ చుట్టూ భక్తదులు వీక్షించడానికి వీలుగా మెట్లను ఏర్పాటు చేసి కోనేటి చుట్టూ వీధిని దీపాలను ఏర్పాటు చేసి అలాగే దేవాలయం పక్కన ఉన్న రథం ముందర 45 అడుగుల ఎత్తులో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు నందమూరి బాలకృష్ణ, చైర్మన్ రమేష్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, మున్సిపల్ ఏం ఇ దస్తగిరి, డిఈ వాణి, జనార్ధన్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొనడం జరిగింది.



## పంటలను పరిశీలించిన వ్యవసాయ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి అగ్రికల్చర్ డివిజన్ పరిధిలోని తాడిపత్రి రూరల్ కొన గనిపల్లి, దిగువపల్లి, తేరన్నపల్లి గ్రామాల్లో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గురువారం పర్యటించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గత కొన్ని రోజుల కురుస్తున్న వర్షం పంటలపై ప్రభావం పరిశీలించారు. ఇందులో భాగంగా రైతులు సాగు చేసిన పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పత్తిలో కొన్నిచోట్ల పూత రాలడం, మరికొన్ని చోట్ల కాయ కుళ్లును గుర్తించారు. పత్తిలో ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ను వేస్తే పంట సాధారణ స్థితికి వస్తుందన్నారు. అలాగే పూత రాలడానికి 200 లీటర్లలో 400 గ్రాముల బోరాన్, 40ఎంఎల్ ప్లానోఫిక్స్ మందుని కలిపి స్ప్రే చేస్తే అరికట్టవచ్చన్నారు. అలాగే రైతులందరూ కేవలం పురుగుల మందుల ద్వారానే గులాబీ రంగు పురుగు యొక్క ఉధృతిని నివారించలేము అని తెలియజేశారు. రసం పీల్చే పురుగుల నుండి పంటను కాపాడేందుకు ఫ్లొనికామెడ్ అనే పురుగుమందును ఎకరాకు 60 గ్రాములు వాడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్, తాడిపత్రి మండల వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

